




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 281 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ మంగళవారం 17 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :281 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA TUE 17 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




# వరల్డ్ రికార్డుకు రెడీ

## విశాఖలో యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన సీఎం చంద్రబాబు

- అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్ల పరిశీలనకు విశాఖ వెళ్లిన సీఎం చంద్రబాబు
- జూన్ 21న విశాఖ ఆర్కే బీచ్‌లో యోగా డే, హాజరుకానున్న ప్రధాని మోదీ
- సుమారు ఐదు లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశం
- ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన ముఖ్యమంత్రి
- కార్యక్రమానికి ముందు మాక్ యోగా నిర్వహించాలని అధికారులకు సూచన

### విశాఖలో యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన సీఎం చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు విశాఖపట్నంలో పర్యటించారు. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ

వివరాలు 2లో..



- విశాఖలో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం
- యోగాంధ్ర కార్యక్రమంపై చంద్రబాబు సమీక్ష
- ప్రపంచ రికార్డు లక్ష్యంగా భారీ యోగా కార్యక్రమం
- అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం

పెన్ పవర్ డెస్క్: యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో నిరంతర యోగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో ఈ నెల 21న నిర్వహించనున్న 'యోగాంధ్ర' అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు ముందు, ముఖ్యమంత్రి చంద్రబాబు యోగా కార్యక్రమ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఆర్కే బీచ్‌ను సందర్శించి, జిల్లా అధికారులతో మాట్లాడి పలు కీలక సూచనలు చేశారు. వీఐపీల భద్రత, ఇతర ముఖ్యమైన అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక సమీక్ష సమావేశంలో, యోగా దినోత్సవ ఏర్పాట్లకు సంబంధించి స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. భద్రతాపరమైన అంశాలపై డీజీపీ హరీశ్‌గుప్తా వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ, "పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి" అని తెలిపారు.

పర్యవేక్షణ బాధ్యతలను సెక్రటేరియట్ యూనిట్ సిబ్బందికి అప్పగించాలని, క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీతనం ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. "యోగా నిర్వహణలో మనం ఒక కొత్త రికార్డు సృష్టించబోతున్నాం. దాదాపు 3.4 లక్షల మంది ఒకే ప్రాంతంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం"

వివరాలు 2లో..

# జనాలను పెట్టి కోడిగుడ్లు, టమాటాలు వేయించాలనుకోవడం దారుణం

- జగన్ పర్యటనలను అడ్డుకోవాలనుకుంటున్నారని అంబటి మండిపాటు
- జగన్ బందోబస్తు బాధ్యత పోలీసులదేనని వ్యాఖ్య
- చంద్రబాబు రాజకీయాలను చిన్నప్పటి నుంచి చూస్తున్నామని ఎద్దేవా



పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు బెదిరింపు రాజకీయాలకు భయపడేది లేదని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. వైసీపీ అధినేత జగన్ పర్యటనలను అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. పోలీసుల వేధింపులను తట్టుకోలేక వైసీపీ నేత నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారని... ఆయన కుటుంబసభ్యులను పరామర్శించేందుకు జగన్ వెళుతుంటే... ప్రభుత్వం పిచ్చి చేష్టలకు దిగుతోందని విమర్శించారు. జగన్ అసలు బయటకే రావద్దన్నట్టుగా పోలీసుల వైఖరి ఉందని అన్నారు.

జగన్ బందోబస్తు ఏర్పాటు బాధ్యత పోలీసులదేనని.... జగన్ పర్యటించొద్దని అనడం కరెక్ట్ కాదని అంబటి చెప్పారు. జగన్ పర్యటనల సందర్భంగా హింస సృష్టించేందుకు చంద్రబాబు, లోకేశ్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. జనాలను పెట్టి కోడిగుడ్లు, టమాటాలు వేయించాలనుకోవడం దారుణమని అన్నారు. చంద్రబాబు రాజకీయాలను చిన్నప్పటి నుంచి చూస్తున్నామని... ఆయన రాజకీయాలకు తాము భయపడే ప్రసక్తే లేదని చెప్పారు.

## ప్రధాని నరేంద్ర మోదీకి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం

- భారతీయులందరికీ దక్కిన గౌరవమన్న ప్రధానమంత్రి
- ఇరుదేశాల మైత్రికి ఈ పురస్కారం అంకితమని వ్యాఖ్య
- భారత్-సైప్రస్ బంధం మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం
- రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని పర్యటన



పెన్ పవర్ డెస్క్:భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం సైప్రస్ దేశంలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా, సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారమైన 'గ్రాండ్ క్రాస్

వివరాలు 2లో..

## అమెరికాలో కాల్పుల కలకలం.... ముగ్గురి మృతి



- అమెరికాలో మరోసారి కాల్పుల ఘటనతో ఉద్రిక్తత
- ఉటా రాష్ట్రంలోని సెంటెనియల్ పార్క్‌లో దారుణం
- వెస్ట్‌ఫెస్ట్ కార్నివాల్‌లో ఆదివారం రాత్రి ఈ ఘటన
- ఎనిమిది నెలల చిన్నారితో పాటు ముగ్గురు మృతి చెందినట్లు నిర్ధారణ
- ఇద్దరికి గాయాలు, ఆసుపత్రిలో చికిత్స
- ఘటనపై వెస్ట్ వ్యాలీ సిటీ పోలీసులు దర్యాప్తు

వివరాలు 2లో..

## చంద్రబాబు గారూ జూనియర్ ఎన్టీఆర్ ఇక రాడు కదా... లోకేశ్ కు బాధ్యతలు అప్పగించండి

- చంద్రబాబు, లోకేశ్ ఎంఐఎం అధినేత అసద్ తీవ్ర వ్యాఖ్యలు
- టీడీపీలో జూనియర్ ఎన్టీఆర్ అంశాన్ని లేవనెత్తిన ఒవైసీ
- నారా లోకేష్ నాయకత్వ పటిమపై అసదుద్దీన్ సందేహాలు
- బీజేపీతో చంద్రబాబు పొత్తును విమర్శించిన ఎంఐఎం చీఫ్
- ఏపీ రాజకీయాల్లో ఒవైసీ కామెంట్స్‌తో కొత్త చర్చ



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయాల నుంచి విరమించుకుని, ఆయన కుమారుడు, ప్రస్తుత మంత్రి నారా లోకేశ్ కు బాధ్యతలు అప్పగించాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సంచలన సూచన చేశారు. ఆదివారం రాత్రి కర్నూలు జిల్లా

వివరాలు 2లో..

## ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కు రూ.10 లక్షల విరాళం ప్రకటించిన మంత్రి నాదెండ్ల

- కొలకలూరులో సెర్ప్ ఆధ్వర్యంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటు
- కోటి రూపాయల విలువైన భూమిని విరాళంగా ఇచ్చిన పొన్నెకంటి కుటుంబం
- ప్రభుత్వంపై ప్రజలకు పెరుగుతున్న నమ్మకానికి ఇది నిదర్శనమన్న మంత్రి మనోహర్




పెన్ పవర్ డెస్క్:తెనాలి మండలం కొలకలూరు గ్రామ పంచాయతీలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (సెర్ప్-ఎంఎస్ఎంఈ) అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తన కుటుంబం తరపున 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా, ముఖ్యంగా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారి ఆర్థిక స్వావలంబనకు బాటలు వేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు.

వివరాలు 2లో..

## చంద్రబాబు తరచూ వాడే హెలికాప్టర్ లో సాంకేతికలోపం... పర్యటన రద్దు చేసుకున్న కేంద్ర మంత్రి

- కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ఏపీ పర్యటనలో అవాంతరం
- తిరుపతి నుంచి కృష్ణపట్నం వెళ్లే హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య
- సీఎం చంద్రబాబు కూడా ఇదే హెలికాప్టర్ వినియోగం



పెన్ పవర్ డెస్క్: కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఆంధ్రప్రదేశ్ పర్యటనలో స్వల్ప అపశ్రుతి చోటుచేసుకుంది. ఆయన ప్రయాణించాల్సిన హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో కృష్ణపట్నం పర్యటన రద్దు అయింది.

వివరాలు 2లో..

## మంత్రి నారా లోకేశ్ చొరవతోనే ఇది సాధ్యమైంది

### గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్



- సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ మారుపేరన్న ఎమ్మెల్యే నసీర్ అహ్మద్
- 'తల్లికి వందనం' పథకంతో ప్రతి ఇంట్లో సంతోషాలు వెల్లివిరిశాయి
- ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం
- ఏడాదిలోనే రూ.10,091 కోట్లు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ
- జగన్ రెడ్డి పాలనలో సంక్షేమం పేరుతో సంక్షోభమే మిగిలిందన్న ఎమ్మెల్యే

వివరాలు 2లో..

# ఎడిటర్ వ్యూ

## మళ్లీ అదే టీం

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మరొకసారి ఐప్యాక్ పై ఆధారపడుతున్నారా? అంటే అవుననే అనిపిస్తుంది. ఈసారి కూడా ఐ ప్యాక్ టీంతో నే ఎన్నికలకు వెళ్లాలని ఆయన నిర్ణయించినట్లు తెలిసింది. క్షేత్రస్థాయిలో పరిస్థితులను తెలుసుకుని తనకు అప్పగించడమే కాకుండా ఎప్పటికప్పుడు నివేదికలను అందించడానికి ఐ ప్యాక్ టీం ను తిరిగి యాక్టివ్ చేయాలని వైఎస్ జగన్ నిర్ణయించారు. ఈ మేరకు గత ఎన్నికల్లో పనిచేసిన వారిని ఈసారి కూడా వినియోగించుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. మరోసారి సర్వేలకు రెడీ అవ్వాలని ఐ ప్యాక్ టీంను ఆదేశించినట్లు తెలిసింది. మొన్నటి ఎన్నికల్లో ఓటమి చెందిన తర్వాత ఐప్యాక్ కార్యాలయాన్ని కూడా తీసి వేశారు.

**నివేదికలు అందాలంటే...**

అయితే తిరిగి ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. జనంలో మంచి ఊపు ఉందని, అయితే ఫీల్డ్ లెవెల్ లో తనకు ఖచ్చితమైన సమాచారం తెలియాలంటే ఐ ప్యాక్ టీం అవసరాన్ని గుర్తించిన జగన్ మరోసారి దానిని రంగంలోకి దించాలని నిర్ణయించారని తెలిసింది. త్వరలోనే ఐ ప్యాక్ టీం తిరిగి ఆంధ్రప్రదేశ్ లో కార్యక్రమాలను ప్రారంభిస్తుందని కూడా పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు 2019లో అధికారాన్ని తెచ్చిపెట్టిన ఐ ప్యాక్ సంస్థ మొన్నటి ఎన్నికల్లో ఓటమి తర్వాత దుకాణం మూసివేసింది. ఈ సంస్థ బీహార్ కు చెందిన ప్రశాంత్ కిషోర్ దే అయినప్పటికీ ఆయన 2019 ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన బీహార్ రాజకీయాలకు పరిమితమయ్యారు. దీంతో ఐప్యాక్ సంస్థలో పనిచేసిన వారు దానిని నిర్వహిస్తున్నారు. 2024 ఎన్నికలకు కూడా వైఎస్ జగన్ మరోసారి గెలిచేందుకు ఐప్యాక్ సంస్థను కొనసాగించారు. ఐప్యాక్ సంస్థకు రుషిరాజ్ నేతృత్వం వహించారు.

**మళ్లీ రుషిరాజ్ నేతృత్వంలోనే?**

తిరిగి రుషిరాజ్ నేతృత్వంలోనే ఐ ప్యాక్ సంస్థ పనిచేసేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. జనాభా గణన మొదలు కానుండటంతో పాటు 2027లో ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారంతో జమిలి ఎన్నికల నేపథ్యంలో ఐ ప్యాక్ ను త్వరగానే రంగంలోకి దించాలని వైఎస్ జగన్ భావిస్తున్నార. ఎప్పటి లాగానే ఐ ప్యాక్ సంస్థ అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకూ, సోషల్ మీడియాలో ప్రచారం వరకూ అంతా తానే చేసుకునేలా ఒప్పందం కుదుర్చుకునే అవకాశాలున్నాయని పార్టీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. ఒక్కోసారి వైఫల్యాలు ఉంటాయని, అది జనం మనసులను అంచనా వేయడంలో తప్పు అయినా, దాని అవసరం తమకు ఉందని గుర్తించిన జగన్ తిరిగి ఐ ప్యాక్ ను రెడీ చేస్తున్నట్లు తెలిసింది.

**ఏడాది కావడంతో...**

ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం మారి ఏడాది పూర్తి కావస్తుండటంతో ప్రస్తుతం సోషల్ మీడియా తనకు ప్రధానం కావడంతో ఇటు వైసీపీ సోషల్ మీడియాకు తోడు ఐ ప్యాక్ సంస్థ కూడా ఉంటే ఇంకొంత ప్రయోజనం ఉంటుందని జగన్ భావించి వారితో చర్చలు జరిపినట్లు తెలిసింది. త్వరలోనే అంటే రెండు మూడు నెలల్లో ఐ ప్యాక్ సంస్థ తిరిగి వైసీపీ కోసం తిరిగి ఆంధ్రప్రదేశ్ లో పనిచేయడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. జగన్ కూడా ఇక జిల్లాలను పర్యటిస్తుండటంతో పాటు పాదయాత్ర చేయాలన్న ఆలోచన కూడా ఉండటంతో ఐ ప్యాక్ ను రంగంలోకి దించితే మరింతగా జనానికి చేరువయ్యేందుకు ఉపయోగపడుతుందని జగన్ భావించి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# అమెరికాలో కాల్పుల కలకలం.... ముగ్గురి మృతి

అగ్రరాజ్యం అమెరికాలో మరోమారు నెత్తురోడిం ది. ఉన్మాదుల తుపాకుల తూటాలకు అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. తాజాగా, ఉటా రాష్ట్రంలో జరిగిన ఓ పండుగలో చెలరేగిన కాల్పుల బీభత్సం, పసికందుతో సహా ముగ్గురిని బలిగొంది. ఈ దారుణ ఘటనతో యావత్ అమెరికా ఉలిక్కిపడింది, తుపాకీ సంస్కృతిపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

వివరాల్లోకి వెళితే, ఉటా రాష్ట్రంలోని వెస్ట్ వ్యాలీ సిటీలో గల సెంటెనియల్ పార్క్‌లో ఆదివారం రాత్రి 'వెస్ట్‌ఫెస్ట్' పేరిట జరుగుతున్న వార్షిక కార్నివాల్ ఆనందోత్సాహాల మధ్య ఈ విషాదం చోటుచేసుకుంది. కార్నివాల్ రైడ్‌ల సమీపంలో ఈ ఘాతుకం జరిగినట్లు తెలుస్తోంది. వెస్ట్ వ్యాలీ సిటీ పోలీసులు ఈ ఘటనను ధృవీకరిస్తూ, తమ అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ప్రాథమిక సమాచారాన్ని వెల్లడించారు. "సెంటెనియల్ పార్క్‌లో జరుగుతున్న వెస్ట్‌ఫెస్ట్‌లో కాల్పులు జరిగాయి. పలువురు బాధితులు ఉన్నారు" అని పోలీసులు తమ పోస్టులో పేర్కొన్నారు.

ఈ అమానుష కాల్పుల్లో 8 నెలల పసికందు ఎజ్రా పంతలియోన్, 20 ఏళ్ల పాల్ తాహి, 21 ఏళ్ల ఏంజెలికా చావెజ్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మరో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా, మరొకరికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అత్యవసర సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని, క్షతగాత్రులను హుటాహుటిన సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వెస్ట్ వ్యాలీ సిటీ పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తును ముమ్మరం చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, రెండు వర్గాల మధ్య తలెత్తిన ఘర్షణ కాల్పులకు దారి తీసి ఉండవచ్చని, ఇది ప్రతీకార చర్యగా జరిగిన గ్యాంగ్ సంబంధిత దాడిగా పోలీసులు అనుమానిస్తున్నారు. "ఇది యాదృచ్ఛికంగా జరిగిన దాడి కాదు,

నిర్దిష్ట వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు" అని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

అగ్రరాజ్యంలో నిత్యకృత్యంగా మారిన తుపాకీ హింసకు ఈ ఘటన మరో చేదు నిదర్శనం. ఇటీవలి కాలంలో ఫిలడెల్ఫియా, బాల్టిమోర్ నగరాల్లో జరిగిన సామూహిక కాల్పుల ఘటనలు మరవకముందే ఉటాలో ఈ దారుణం చోటుచేసుకోవడం గమనార్హం. పౌరుల భద్రత, తుపాకుల నియంత్రణపై అమెరికాలో మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# వరల్డ్ రికార్డుకు రెడీ

- మొదటి పేజీ తరువాయి

అని చంద్రబాబు వెల్లడించారు.

"ఉదయం నుంచి నేను ఒకసారి కార్యక్రమ స్థలానికి వెళ్లి అన్ని ఏర్పాట్లను పరిశీలించాను. వర్షం వస్తుందనే అంచనాలతో, అనుకోని పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని అన్ని ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నాం" అని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొంటారని అంచనా వేస్తున్నామని, ఎంతమంది వచ్చినా వారికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గత నెల రోజులుగా లేదా కొద్ది రోజులుగా ఈ కార్యక్రమం కోసం సాధన చేసిన వారందరూ ఇందులో పాలుపంచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.పాల్గొనేవారి సౌకర్యార్థం విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు సీఎం వివరించారు. "మొత్తం 34 బారికేడ్లను ఏర్పాటు చేశాం. ప్రతి బారికేడ్‌లో వెయ్యి మంది ఉండేలా స్పష్టమైన మ్యాపింగ్ తయారుచేశాం. వారికి సహాయంగా వాలంటీర్లను, కోచ్‌లను నియమించాం. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు వైద్యులను కూడా అందుబాటులో ఉంచాం" అని చంద్రబాబు తెలిపారు. పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి వంద మందికి ఒక టాయిలెట్ చొప్పున ఏర్పాటు చేశామని, గతంలో వెయ్యి మందికి ఒకటిగా పొరపాటున చెప్పిన దానిని సవరించుకుంటున్నట్లు స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ఈవెంట్‌లో పాల్గొనేందుకు వచ్చేవారికి వాహన సౌకర్యాలు, వారు ఎప్పుడు బయలుదేరాలి, ఎప్పుడు కార్యక్రమ స్థలానికి చేరుకోవాలనే విషయాలపై కూడా ముందుగానే స్పష్టత ఇచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా 22 అంశాలలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లేదా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నామని, దాదాపు 22 రికార్డులు వచ్చే అవకాశం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "ఈ రికార్డులను కూడా నమోదు చేయడం కోసం ముందుకు పోతున్నాం" అని చంద్రబాబు వివరించారు. మొత్తం మీద, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన పునరుద్ఘాటించారు.

## మంత్రి నారా లోకేశ్ చొరవతోనే ఇది సాధ్యమైంది

తెలుగుదేశం పార్టీ సంక్షేమానికి మారుపేరుగా నిలుస్తోందని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. పాఠశాలలు తెరిచిన తొలిరోజే 4.81 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.718.95 కోట్లు జమ చేశామని, విద్యార్థులకు స్కూల్ కిట్లు, బ్యాగులు అందించామని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ చొరవతో ఇది సాధ్యమైందని, ఇది ఒక రికార్డు అని కొనియాడారు.గత వైసీపీ ప్రభుత్వం పిల్లలను చదివించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే, ఈ పథకం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యార్థులందరినీ చదివించాలని ప్రోత్సహిస్తున్నారని నసీర్ అహ్మద్ వివరించారు. 'తల్లికి వందనం' పథకాన్ని వైసీపీకి మరణశాసనంగా ఆయన అభివర్ణించారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 'అమ్మఒడి' కింద రూ.24 వేల కోట్లు ఖర్చు చేస్తే, తమ కూటమి ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 'తల్లికి వందనం' కోసం రూ.10,091 కోట్లు కేటాయించిందని వివరించారు.

ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ ఒక్కొక్కరికి రూ.13,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని, కొందరు ఐదుగురు పిల్లలున్న తల్లులకు రూ.65,000, ఒక కుటుంబంలో 12 మంది పిల్లలకు రూ.1,56,000 కూడా జమ చేశామని నసీర్ అహ్మద్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఒక్కరికే పరిమితం చేసి మోసం చేసిందని ఆరోపించారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా చంద్రబాబు 'పీ4' విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. ' గతంలో కేవలం 42 లక్షల మందికే 'అమ్మఒడి'అందిందని, తల్లికి వందనం' ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతోందని వివరించారు. మైనార్టీలకు కూడా కూటమి ప్రభుత్వంలో 54 శాతం అధికంగా ప్రయోజనం కలిగిందని తెలిపారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం విధ్వంసం నుంచి నేడు అభివృద్ధి వైపు పయనిస్తోందని, సూపర్ సిక్స్ హామీల అమలుతో వైసీపీ నేతల్లో వణుకు మొదలైందని నసీర్ అహ్మద్ వ్యాఖ్యానించారు.

## ప్రధాని నరేంద్ర మోదీకి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం

- మొదటి పేజీ తరువాయి

ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్ 3'ను ప్రధాని మోదీ అందుకున్నారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రధాని మోదీకి అందజేశారు. ఈ గౌరవం 140 కోట్ల మంది భారతీయులకు దక్కిందని, ఇది ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన సాంస్కృతిక సంబంధాలకు, సోదరభావానికి, వసుధైక కుటుంబం అనే భావనకు నిదర్శనమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.ఈ పురస్కారాన్ని అందుకున్న అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ, సైప్రస్ ప్రభుత్వానికి, అక్కడి ప్రజలకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును భారత్-సైప్రస్ దేశాల మధ్య ఉన్న చిరకాల స్నేహానికి అంకితం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ గుర్తింపు ఇరు దేశాల శాంతి, భద్రతలు, సార్వభౌమాధికారం, ప్రాంతీయ సమగ్రత, శ్రేయస్సు వంటి అంశాలపై పరస్పర నిబద్ధతను మరింతగా పటిష్ఠం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

భవిష్యత్తులో భారత్-సైప్రస్ మధ్య క్రియాశీల భాగస్వామ్యం సరికొత్త శిఖరాలకు చేరుకుంటుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. రెండు దేశాలు తమ పురోగతిని బలోపేతం చేసుకోవడమే కాకుండా, ప్రపంచంలో సురక్షితమైన, శాంతియుత వాతావరణాన్ని నిర్మించడానికి కూడా తమ వంతు సహకారం అందిస్తాయని ఆయన తెలిపారు.ఆదివారం సాయంత్రం ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటనలో భాగంగా సైప్రస్ చేరుకున్నారు. లార్నాకా అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయనకు సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ సాదరంగా స్వాగతం పలికారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటన భారత్, సైప్రస్ సంబంధాలలో ముఖ్యమైన ప్రగతికి దోహదం చేస్తుందని, ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడుల రంగాలలో కలిసి పనిచేసే అవకాశాలు మరింతగా పెరుగుతాయని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. సైప్రస్ పర్యటన ముగించుకున్న అనంతరం, ప్రధాని మోదీ కెనడాకు వెళతారు. అక్కడ జీ7 సదస్సులో ఆయన పాల్గొననున్నారు. ఆ తర్వాత క్రొయేషియాకు వెళ్లనున్నారు.

## విశాఖలో యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో చేపట్టనున్న 'యోగాంధ్ర' కార్యక్రమం ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొననుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా జరగనున్న ఈ యోగా దినోత్సవ కార్యక్రమానికి సుమారు ఐదు లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆర్కే బీచ్‌తో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన ఏర్పాట్లను ముఖ్యమంత్రి చంద్రబాబు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. యోగాంధ్ర 2025 నోడల్ అధికారి ఎంటీ కృష్ణబాబు... యోగా దినోత్సవం కోసం చేసిన ఏర్పాట్లను ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే, బీచ్ రోడ్డు వెంబడి వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని విశాఖ జిల్లా కలెక్టర్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు 607 సచివాలయాల సిబ్బంది హాజరవుతున్నారని, వారిని సమన్వయం చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనే వారితో ముందుగా మాక్ యోగా నిర్వహించాలని ఆయన సూచించారు. కార్యక్రమం జరిగే రోజు ఉదయం 6:30 గంటల నుంచి 8:00 గంటల వరకు ఈ మాక్ యోగా నిర్వహించాలని స్పష్టం చేశారు.

ప్రధానమంత్రితో పాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందున భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, సామాన్య ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు వచ్చేవారి వాహనాల పార్కింగ్ కోసం చేసిన ఏర్పాట్ల గురించి కూడా సీఎం ఆరా తీశారు. ఆర్కే బీచ్‌లోని ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్‌కు వెళ్లి అక్కడ కూడా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## చంద్రబాబు గారూ జూనియర్ ఎన్టీఆర్ ఇక రాడు కదా... లోకేశ్ కు బాధ్యతలు అప్పగించండి

- మొదటి పేజీ తరువాయి

ఆదోనిలో జరిగిన ఒక బహిరంగ సభలో ఒవైసీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆదోనిలో జరిగిన సభలో ప్రసంగించిన అసదుద్దీన్ ఒవైసీ, ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. "చంద్రబాబు నాయుడు గారూ, మీకు చెబుతున్నా, మీరు లోకేశ్ భవిష్యత్తును (రాజకీయంగా) నాశనం చేస్తున్నారు. మీ తర్వాత ఎలాగైనా మీ కొడుకే కదా (వారసుడిగా) బాధ్యతలు స్వీకరిస్తాడు... జూనియర్ ఎన్టీఆర్ రాడు కదా? మీరు లోకేశ్ ను గందరగోళంలో పడేస్తున్నారు" అని ఒవైసీ అన్నారు.చంద్రబాబు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేశారని గుర్తుచేస్తూ, "మీరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు 5 సంవత్సరాలు పనిచేశారు. అది చాలు. ఇప్పుడు మీ కుమారుడి విషయం చూసుకోండి (బాధ్యతలు అప్పగించండి)" అని ఒవైసీ వ్యాఖ్యానించారు.

## ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కు రూ.10 లక్షల విరాళం ప్రకటించిన మంత్రి నాదెండ్ల

- మొదటి పేజీ తరువాయి

సోమవారం నాడు తెనాలిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. కొలకలూరు గ్రామానికి చెందిన పొన్నెకంటి సువర్చల శశికిరణ్ కుటుంబ సభ్యులు తమ పొన్నెకంటి పోతురాజు ట్రస్ట్ పేరు మీద సుమారు కోటి రూపాయలు విలువ చేసే ఎకరం భూమిని ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వానికి విరాళంగా అందజేశారు. ఈ భూమిని సెర్ప్ అధికారులకు మంత్రి మనోహర్ సమక్షంలో అప్పగించారు. ఈ సందర్భంగా దాతల సేవా నిరతిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మంత్రి మనోహర్ మాట్లాడుతూ, కొలకలూరు గ్రామాభివృద్ధికి తమ కుటుంబం తరపున ఈ చిన్న చేయూత (రూ.10 లక్షలు) అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెరుగుతోందనడానికి ఇటువంటి భూదానాలు, విరాళాలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ద్వారా కేవలం ఉపాధి మాత్రమే కాకుండా, అవసరమైన నైపుణ్య శిక్షణ కూడా అందించి, తయారైన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి ఎగుమతులను ప్రోత్సహిస్తామని మంత్రి వివరించారు. కొలకలూరును రాష్ట్రంలోనే ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ శ్రీమతి సంజనా సింహ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు తరచూ వాడే హెలికాప్టర్ లో సాంకేతికలోపం...

- మొదటి పేజీ తరువాయి

ఈ హెలికాప్టర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా తన జిల్లా పర్యటనల కోసం తరచుగా వినియోగిస్తుండటం గమనార్హం. ఈ ఘటన నేపథ్యంలో ముఖ్యమంత్రి, ఇతర వీవీఐపీలు ఉపయోగించే హెలికాప్టర్ల భద్రత, సాంకేతిక అంశాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని డీజీపీ సంబంధిత అధికారులను ఆదేశించారు.వివరాల్లోకి వెళితే, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తిరుచానూరులో శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, ఆయన తిరుపతి నుంచి కృష్ణపట్నం పోర్టు సందర్శనకు వెళ్లాల్సి ఉంది. ఇందుకోసం అధికారులు ప్రత్యేక హెలికాప్టర్‌ను ఏర్పాటు చేశారు. అయితే, తిరుపతిలో హెలికాప్టర్ ఎక్కిన తర్వాత సాంకేతిక సమస్య ఉన్నట్లు సిబ్బంది గుర్తించారు.

ఈ విషయాన్ని కేంద్రమంత్రి భద్రతా సిబ్బందికి తెలియజేశారు. ప్రయాణానికి సురక్షితం కాదని భావించడంతో, పీయూష్ గోయల్ తన కృష్ణపట్నం పర్యటనను రద్దు చేసుకున్నారు. అనంతరం ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తిరిగి వెళ్లారు.

## విమాన ప్రమాదంలో మృతి చెందిన విజయ్ రూపానీకి నేడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో దుర్మరణం చెందిన సంగతి తెలిసిందే. ఆయన మృతదేహాన్ని డీఎన్ఏ పరీక్షల ద్వారా అధికారులు గుర్తించారు. లండన్‌లో ఉంటున్న తన భార్య, కుమార్తెను కలిసేందుకు వెళ్తుండగా విజయ్ రూపానీ ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. అంతకుముందు రెండుసార్లు... మే 19న, జూన్ 5న ఆయన లండన్ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నారు. మూడో ప్రయత్నంగా జూన్ 12న బయలుదేరిన ఆయనకు అదే చివరి ప్రయాణమైంది. జూన్ 25న తిరిగి రావాలని ఆయన ప్రణాళిక చేసుకున్నారు. విమానం ఎక్కే ముందు ఎయిర్‌పోర్ట్‌లో రూపానీ ఎంతో ఉత్సాహంగా కనిపించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇద్దరు బ్రిటిష్ జాతీయులు తీసిన వీడియోలో ఈ దృశ్యాలు రికార్డయ్యాయి.జూన్ 12వ తేదీన ఎయిరిండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలింది. ఈ విమానం సమీపంలోని ఓ మెడికో హాస్టల్‌పై పడటంతో పెను విషాదం చోటుచేసుకుంది. విమానంలో సుదూర ప్రయాణానికి సరిపడా సుమారు 1,25,000 లీటర్ల ఇంధనం ఉండటంతో, కూలిన వెంటనే భారీగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో విమానంలో 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది సహా మొత్తం 242 మంది ఉన్నారు. వీరిలో ఒకే ఒక ప్రయాణికుడు స్వల్ప గాయాలతో అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడగా, విజయ్ రూపానీతో సహా 241 మంది దుర్మరణం పాలయ్యారు. కాగా, విమానం కూలిన ప్రదేశంలోని మెడికో హాస్టల్‌లో కూడా భారీ ప్రాణనష్టం సంభవించింది.



## నేడు శ్రీ లంకాలమ్మ అమ్మవారి తీర్ధం

అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 16

ముక్కామల గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ లంకాలమ్మ అమ్మవారి జాతరను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. జాతరలో ఏర్పాటు చేసిన గరగ నృత్యాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మంగళవారం అమ్మవారి జాతరను నిర్వహిస్తున్నామన్నారు. అలాగే తొండవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి తీర్ధంను మంగళవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు

# గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం

గంగవరం పెన్ పవర్ , జూన్ 16 :-

ఏజెన్సీలోని గిరిజన మారుమూల గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ధర్తీ అభజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ ద్వారా గిరిజనులకు అవగాహన కల్పించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం గంగవరం మండలం కుసుమరాయి గ్రామంలో పీఎం జుగా పథకం సమావేశంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలోని ధర్తీ అభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ (డిఏ జుగా) పథకం అమలు చేయడానికి ఏజెన్సీలో 211 గ్రామాలు ముందుగా గుర్తించడం జరిగిందని అదేవిధంగా అడ్డతీగల మండలంలో 7 గ్రామాలు, దేవిపట్నం మండలంలో 11 గ్రామాలు, గంగవరం మండలంలో 47 గ్రామాలు, మారేడుమిల్లి మండలంలో 40 గ్రామాలు, రాజమ్మంగి మండలంలో 14 గ్రామాలు, రంపచోడవరం మండలంలో 23 గ్రామాలు, వైరామవరం మండలంలో 67 గ్రామాలు మౌలిక సదుపాయాలు కల్పనకు ముందుగా గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు.అదే విధంగా సబ్ ప్లాన్ ఏరియాలో రౌతులపూడి మండలంలో ఒక గ్రామం, శంఖవరం మండలంలో మూడు గ్రామాలు, ప్రత్తిపాడు మండలంలోని రెండు గ్రామాలు గుర్తించడం జరిగిందని ఈ గుర్తించిన గ్రామాలలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో, సిబ్బందితో కమిటీలు వేయడం జరిగిందని అదేవిధంగా ఈ కమిటీలు గుర్తించిన గ్రామాలలో వివిధ గిరిజన తెగలకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈనెల 15వ తారీకు నుండి ఈనెల 30వ తారీకు వరకు డీఏ జూగా ద్వారా అవగాహన సదస్సులలో అర్హులైన లబ్ధిదారులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, పీఎం ఆవాస్ యోజన పథకంలో పక్కా గృహాలు, పాఠశాలల నిర్మాణాలు, ఏకలవ్య మోడల్ పాఠశాలల నిర్మాణాలు, వైద్య ఆరోగ్య సేవలు అందించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద ఆర్థిక చేకూర్పు కల్పించాలని అదేవిధంగా గ్యాస్ కనెక్షన్లు లేని లబ్ధిదారులను గుర్తించి పీఎం ఉజ్వల్ పథకంలో గ్యాస్ కనెక్షన్లు అందించాలన్నారు. ప్రతి కుటుంబానికి బ్యాంక్ అకౌంట్ ప్రారంభించాలన్నారు. డి ఎ జూగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న గ్రామాలలో ఉన్న అంతరగత రహదారులు, విద్యుత్ సదుపాయాలు, త్రాగునీటి సౌకర్యాలు, పాఠశాలలు ఉన్నది లేనిది తెలుసుకొని మౌలిక సదుపాయాలు కల్పించి గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు. నిరుద్యోగ గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ అందించాలన్నారు. దర్తి అభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ను సమర్థవంతముగా అమలు చేయటానికి మండల స్థాయి, గ్రామస్థాయి లో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. గ్రామసభలు నిర్వహిస్తున్న గ్రామాలలో ముందు రోజు దండోరా వేయించాలన్నారు. అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని అన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సమ నవ్వయంతో పనిచేసి దర్తి అభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ (డి ఎ జి గాను) విజయవంతముగా నిర్వహించి గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్ రావు, ఉపాధి హామీ పథకం ఏపీవో ప్రకాష్ వెలుగు ఏపీఎం షణ్ముఖేశ్వర రావు, సర్పంచ్ రాజులమ్మ తదితరులు పాల్గొన్నారు.





# మృత్యు మలుపు పనస చెట్టు మలుపు



వై రామవరం, పెన్ పవర్, జూన్ 16 :

ఆ పనస చెట్టు మలుపులో ప్రమాదం అంటే మృత్యు ఒడిలోకి పోవాల్సిందేనని వాహన చోదకులు హడలిపోతున్నారని పలువురు అంటున్నారు. వివరాల్లోని వెళితే మండలంలో పనసల పాలెం,చవిటి దిబ్బల గ్రామాల మధ్య పనస చెట్టు మలుపు వద్ద నుండి ఎన్నో ప్రమాదాలు జరిగాయని, మరణించిన వారి సంఖ్య ఎక్కువ అని స్థానికులు తెలిపారు.



గతంలో సింగల్ రోడ్డు ఉండేదని, ప్రస్తుతం రోడ్డు వెడల్పు చేసిన అదే ప్రదేశంలో యాక్సిడెంట్లు జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. ఈ నెలలోనే అదే ప్రదేశంలో ప్రమాదాల సంభవించగా అందరూ చనిపోయారని తెలిపారు. అదేవిధంగా ఆదివారం సాయంత్రం రెండు మోటర్ సైకిల్ లు ఢీకొన్న సంఘటనలో గాయపడిన యువకులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. సోమవారం పనస చెట్టు మలుపు వద్ద పోలీసుల ఆధ్వర్యంలో వేగనిరోధకాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జంగిల్ కటింగ్ చేయకపోవడమే ఆక్సిడెంట్లకు ప్రధాన కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి అడ్డతీగల నుండి వై. రామవరం వరకు ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న జంగిల్ కటింగ్ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.



# ఏజెన్సీలో మారుమూల గ్రామాలకు రోడ్లు వేయాలి...

## మన్యంలో డోలిమోత కష్టాలును తొలగించాలి

## ఆదివాసి జేఏసి వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్..

దేవీపట్నం, పెన్ పవర్, జూన్ 16:

ఏజెన్సీ మారుమూల గ్రామాలకు బీటీ తారు రోడ్లు తక్షణమే వేయాలని ఆదివాసి జేఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.తెల్లం శేఖర్ మాట్లాడుతూ...అల్లూరి సీతారామ రాజు జిల్లా దేవీపట్నం మండలంలో ఏజెన్సీలో మన్యం ప్రాంతంలో మారుమూల గ్రామాలకు వెళ్లే రోడ్లు చిన్నపాటి వర్షాలకే చెరువులా తలపిస్తున్నాయన్నారు. అలాగే వాగులు, కాలువలు, దాటేందుకు బ్రిడ్జిలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం తక్షణమే



స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏజెన్సీ మారుమూలల గ్రామాలకు తారు రోడ్లు కాలువలకు బ్రిడ్జిలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి,మారుమూల గ్రామాలకు డోలిమోత కష్టాలు తప్పించి, గ్రామాలకు అంబులెన్స్ లు వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. అలాగే ఏజెన్సీ మన్యం ప్రాంతంలో విద్యా,వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

# సంతృప్తికరమైన పరిష్కారం అందివ్వాలి

## జిల్లా కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ.పెన్ పవర్ జూన్ 16 :

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలకు సంతృప్తికరమైన పరిష్కారం అందివ్వాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సీపీవో పీ.త్రినాథ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పెద్దిరాజు డీపీవో పీ.రవికుమార్ ఇతర అధికారులతో కలిసి హాజరై, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు.ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, తల్లికి వందనం ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం 681 అర్జీలు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్..మాట్లాడుతూపీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారునికి సంతృప్తికరమైన పరిష్కారం అందివ్వాలన్నారు. పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రీ ఓపెన్ అయ్యే దరఖాస్తుల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను మీకోసం.ఏపీ.జివోవి.ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు,అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.



# 110.640 కేజీల గంజాయి స్వాధీనం

## నలుగురు అరెస్ట్

జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 16 :

కాకినాడ జిల్లా గండేపల్లి జాతీయ రహదారిపై ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా సోమవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా గంజాయి తరలిస్తున్న కారు పట్టుబడింది. దీనికి సంబంధించి జగ్గంపేట పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు మాట్లాడుతూ షిఫ్ట్ కారులో 50 ప్యాకెట్లలో తరలిస్తున్న 110.640 కేజీల గంజాయి, నాలుగు మొబైల్ ఫోన్లు, రూ.3500 నగదు స్వాధీనం చేసుకుని నలుగురు ముద్దాయిలు కళ్లపల్లి నాగేంద్ర, షేక్ సదాక్ వల్లి, పందిళ్లపల్లి శివకుమార్, మైనర్ ను అరెస్టు చేశామన్నారు. సీలేరు నుంచి తిరుపతి మీదుగా తమిళనాడుకు చెందిన వ్యక్తికి గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్నారని వివరించారు. గంజాయి విలువ రూ. 5,53,200 ఉంటుందన్నారు. దీనిపై గండేపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ముద్దాయిలను అరెస్టు చేసిన జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్, దర్యాప్తులో పాల్గొన్న గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. ఈ సమావేశంలో జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావు సిబ్బంది ఉన్నారు.



## అతిసారవ్యాధిపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలి

ఎమ్మెల్యే బంగారు సత్యానందరావు





**ఆత్రేయపురం పెన్ పవర్ 16**

చిన్నారుల్లో ప్రబలే అతిసార వ్యాధిపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకొని వ్యాధి రాకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. ఆత్రేయపురం పిహెచ్సి వైద్యాధికారుల ఆధ్వర్యంలో సోమవారం వాడపల్లి లో జరిగిన అతిసార వ్యాధి అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చిన్నారులకు చేతుల పరిశుభ్రత పట్ల అవగాహన పెంచాలన్నారు. సరైన సమయంలో టీకాలు వేయించాలన్నారు. పరిశుభ్రమైన నీటినే త్రాగించాలన్నారు. అనంతరం చిన్నారులకు విటమిన్ – ఏ డ్రాప్స్ ను వేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముదునూరి వెంకటరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, కంఠంశెట్టి శీను, పెండెం వెంకన్న ఆత్రేయపురం పిహెచ్సి వైద్యాధికారి, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

జగ్గంపేట ఎస్ఐ రఘునాథరావు



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 16:**

జగ్గంపేట మండలం గొల్లలగుంట గ్రామ శివారు కోడి పందాలు ఆడుతున్నట్లు సమాచారం రావడంతో సోమవారం జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రెండు పుంజులు, రెండు కోడికత్తులు స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 3200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా కోడిపందాలు ఆడితే చర్యలు తప్పదని ఎస్సై రఘునాథరావు హెచ్చరించారు.

## తంటికొండలో అభివృద్ధి పనులకు శ్రీకారం

శంకుస్థాపన చేసిన ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు...



**గోకవరం, పెన్ పవర్, జూన్ 16 :**

మండలంలోని తంటికొండ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు సోమవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో 10 లక్షల రూపాయలతో డ్రైనేజీ నిర్మాణానికి, 8 లక్షల రూపాయలతో కల్వర్టు నిర్మాణానికి స్థానిక సర్పంచ్ బదిరెడ్డి సత్యనారాయణమ్మ అప్పన్నదొర, వైస్ ఎంపీపీ మడిక మైనర్ బాబు, స్థానిక కూటమి నాయకులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు ఎంపీపీ నిధులతో ఈ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు.

### నిత్యం యోగా ప్రాణయామం సాధనతో

# శరీరం మనసు ఆరోగ్యం..

**భారతీయ సంస్కృతిలో యోగా అంతర్భాగం.. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**యోగ ఆంధ్ర కార్యక్రమం లో 3000 మంది పై గా పాల్గొన్నారు**





**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 16**

యోగా ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం వాడపల్లి శ్రీనివాస పార్కింగ్ వద్ద ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రావిల మహేష్ కుమార్, ఆర్డీవోపి శ్రీకర్, స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో యోగా అంతర్భాగమని బండారు సత్యానందరావు అన్నారు. మండలం లో వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా అధికారులతో కూటమి నాయకులు ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శరీరం, మనసులను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి యోగా అత్యుత్తమమార్గమన్నారు. ప్రస్తుతం ఆధునిక జీవన శైలి వల్ల ప్రజలు అనేక మానసిక,శారీరక రుగ్మతలకు గురవుతున్నారన్నారు. నిత్యం యోగ, ప్రాణాయామం సాధన చేయడం ద్వారా రుగ్మతలు లేని జీవితాన్ని పొందవచ్చని సూచించారు. యోగాను ప్రతీ ఒక్కరూ తమ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో ఆహ్లాదకర వాతావరణంలో యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్ని ఇచ్చిందని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఈవో నల్లం సూర్య చక్రధరరావు, ముదునూరి వెంకటరాజు , కాయల జగన్నాథ రావు, కరుటూరి నరసింహారావు, ముల్లపూడి భాస్కరరావు, స్థానిక నాయకులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు,పాల్గొన్నారు.







### తొర్రిగడ్డ ఎత్తిపోతల పథకం పరిశీలించిన

## ఎమ్మెల్యే బత్తుల

**సీతానగరం, పెన్ పవర్, జూన్ 16:**

సీతానగరం మండలంలో పురుషోత్తపట్నం తొర్రిగడ్డ ఎత్తిపోతల పథకం సందర్శించి రైతులకు సాగునీరు అందించేందుకు ఇబ్బందులు లేకుండా కాలువ పూడిక పనులు తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ప్రతీ సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఒక వారం ముందుగానే సాగునీరు అందించాలని ఆదేశించారు.ఎత్తిపోతల పథకం మరమ్మత్తులు త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ఆశయ సాధనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ నిత్యం అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు దూసుకువెళ్తుంది అనిగత వైసీపీ పాలనలో గడచిన ఐదేళ్లలో విధ్వంస పాలనలో భాగంగా రైతులకు సాగునీరు అందించడంలో



విఫలమవ్వడం మనం చూసాం అని ఎత్తిపోతల పథకాల మరమ్మత్తులు గానీ, కాలువలు పూడిక తీయించడం గాని చేయకుండా రైతులను అన్ని విధాలుగా నష్టపరచిన పరిస్థితులు గత ప్రభుత్వంలో మనం చూసాము ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉందిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉండటం వలన ముఖ్యమంత్రి ఒక్కొక్క పనిని ట్రాక్ ఎక్కిస్తున్నారు, త్వరలోనే ఈ ఎత్తిపోతల పథకాలు పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేసి, మోటార్లు రీప్లేస్ చేసి, పైప్ లైన్ లు రీప్లేస్ చేసి, కాలువలు అన్ని పూర్తి స్థాయిలో పూడికలు తీసి, రిటైనింగ్ వాల్ నిర్మించేలా ప్రయత్నాలు చేస్తుంది ప్రభుత్వం త్వరలో ఎత్తిపోతల పథకాలన్నింటినీ కాంట్రాక్టుకు ఇచ్చి అన్ని పనులు పూర్తి చేయాలనీ ఇరిగేషన్ శాఖ ప్రణాళికలు రూపొందించుకుంది. రైతులకు సాగునీరు ఇబ్బంది లేకుండా ఉండేందుకు పరిస్థితులు అన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది అన్నారు,ప్రస్తుతం ఆర్థిక సమస్యలు ఉన్నందున తాత్కాలిక మరమ్మత్తులు చేయాలని కూటమి నాయకులు అందరూ కలిసి ఒక మాట మీదకు రావడం జరిగింది.. రైతులకు ఈ సంవత్సరం రెండు పంటలకు ఇబ్బందులు లేకుండా పూడికలు తీసేలా చైర్మన్ శ్రీను , వైస్ చైర్మన్ రాజు కూటమి నేతలు అందరూ కలిసి కాలువలు పూడికలు తీయించి రైతులకు సాగునీరు విషయంలో ఇబ్బంది లేకుండా చూస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడెం ఫైర్ ఆఫీసర్ గా మురళి కొండబాబు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 16:**



తాడేపల్లిగూడెం అగ్నిమాపక శాఖ కె.వి మురళి కొండబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. కొండబాబు ఇప్పటి వరకు తూర్పుగోదావరి జిల్లాలో పనిచేశారు. ఇంతవరకు ఎక్కడ ఫైర్ ఆఫీసర్గా పనిచేసిన రామారావు బదిలీ అయ్యారు. ఈయన ఇక్కడ పని చేసిన కాలంలో కొన్ని వివాదాస్పద సంఘటనలు జరిగాయి. విధులు నిర్వర్తించే విషయంలో కొంతమేరకు అలసత్వం వహించారని ఆరోపణలునాయి. రామారావు బదిలీ కావడంతో ఇక్కడకు కొండబాబు బాధ్యతలు స్వీకరించారు.

### కంబాల ఆధ్వర్యంలో బిజెపిలోకి పలువురు

## గాదెలపాలెం గ్రామస్తులు



**గోకవరం, పెన్ పవర్, జూన్ 17 :**

మండలంలోని గాదెలపాలెం గ్రామపంచాయతీ లోని గ్రామాలనుండి సోమవారం సుమారు 50 మంది విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ లో చేరారు.గాదెలపాలెం గ్రామంలో నిర్వహించిన చేరికల కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడారు.కులమతాలకు అతీతంగా గాదెలపాలెం గ్రామస్తులు బిజెపి లో చేరడం అభినందనీయమని,భారతీయ జనతా పార్టీ కేవలం హిందువుల పార్టీ మాత్రమే కాదని బిజెపి సర్వమతాలను గౌరవించే పార్టీ అని ,బిజెపి పాలనలో అన్ని మతాలవారు సౌకర్యవంతంగా బ్రతుకుతున్నారని అన్నారు.జగ్గంపేట, రాజానగరం , రంపచోడవరం నియోజకవర్గాలలో తాను చాలా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు చేస్తూ కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేశానని, రానున్న రోజుల్లో బిజెపి పార్టీ అండదండలతో, ప్రజల సహకారంతో ఈ సేవా కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తానని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో ప్రజలకు అండగా నిలబడతానని కంబాల శ్రీనివాసరావు అన్నారు.అనంతరం దళిత నేత వరసాల ప్రసాద్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించబోతుందని, దానికి నిదర్శనం నేడు జరిగిన చేరికలేనని ఆయన తెలిపారు.రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట మంగరాజు మాట్లాడుతూ ప్రధాని మోడీ పదకొండేళ్ళుగా అభివృద్ధే పరమావధిగా, దేశానికి రక్షణగా ఉంటూ పాలన సాగిస్తున్నారని అన్నారు. కంబాల శ్రీనివాసరావు చేసే సేవా కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సత్తి వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, బత్తుల నానాజీ, దేశాబత్తుల నరేష్, దాసరి ధర్మరాజు, మందపాటి సతీష్,గాదెలపాలెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 16 మందిపై కేసు నమోదు

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 16:**

మద్యం తాగి వాహనాలు నడిపే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని జగ్గంపేట సిఐ వైఆర్ కె శ్రీనివాస్ హెచ్చరించారు. జగ్గంపేట సర్కిల్ పరిధిలో 16 మంది త్రాగి వాహనాలు నడుపుతున్న వాహనదారులను పట్టుకుని సోమవారం కోర్టు లో ప్రవేశ పెట్టారు. 12 మందికి రూ.10 వేల చొప్పున రూ.1.20లక్షలు జరిమానా విధించారు. అలాగే ముగ్గురికి 2 రోజులు, ఒకరికి 4 రోజుల జైలు శిక్ష విధించారు. ఎవరైనా త్రాగి వాహనాలు నడిపిన, పబ్లిక్ ప్లేస్ లలో త్రాగిన కఠిన చర్యలు తప్పవని సీఐ సూచించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్16:**
సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అందజేశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ పంపిణీ జరిగింది.సంవత్సర కాలంలో రూ. కోటి 67 లక్షలు సిఎం రిలీఫ్ ఫండ్ ను నియోజకవర్గంలో బాధితులకు అందజేశారు. ఆరోగ్యవంతమైన రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని శాసనసభ్యులు శ్రీనివాస్ స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలో 28 మంది లబ్ధిదారులకు రూ. 29,63,588 చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమిష్టి కృషితో నియోజకవర్గ అభివృద్ధి కోసం అడిగిన వెంటనే సంవత్సర కాలంగా సీఎం రిలీఫ్ ను అందించి ఆదుకున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా చూస్తే ఆంధ్ర రాష్ట్రంలో జరిగినంత అభివృద్ధి మరెక్కడ లేదని తెలిపారు. తల్లికి వందనం ఘనంగా నిర్వహించి ప్రజల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం కైవసం చేసుకుందన్నారు. వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, పైబోయిన రఘు, పాలూరి వెంకటేశ్వరరావు, చెరుకూరి సోమ చంద్రశేఖర్, మద్దాల మణికుమార్, అడబాల నారాయణమూర్తి, చాపల రమేష్, ముఖేష్, పాలూరి బోరయ్య, అడ్డగర్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువులకు 50 శాతం సబ్సిడీపై

# పశు దాణా పంపిణీ

## వెటర్నరీ ఎ.డి ఎస్. ఉమామహేశ్వర రెడ్డి

**రావులపాలెం పెన్ పవర్ జూన్ 16**
రాష్ట్రంలోని పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై పశువులకు దాణాలు అందించినట్లు రావులపాలెం పశువైద్య సహాయ సంచాలకులు (వెటర్నరీ ఎ.డి.) ఎస్ ఉమామహేశ్వర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పాడి పరిశ్రమను



అభివృద్ధి చేసేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అందులో భాగంగా చిన్న సన్నకారు రైతులకు పశువులు పెంచడానికి అవసరమైన దాణాలు రాయితీపై అందించనునట్లు తెలిపారు 50 కేజీల బస్తా ప్రభుత్వం వారు నిర్దేశించిన రేటు 1100 రూ,ఉండగా 50 శాతం సబ్సిడీపై 550,రూపాయలకే అందించనునట్లు ఆయన తెలిపారు. రావులపాలెం, ఆత్రేయపురం మండలాల్లో తెల్ల రేషన్ కార్డు కలిగిన పసుపు పెంపకం దారులు సమీప పశువైద్యశాలలో గాని, రైతు భరోసా కేంద్రంలో గాని తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

## కర్షక పరిషత్ మాజీ అధ్యక్షుడు

# చంద్రారెడ్డి మృతి



**వై రామవరం, పెన్ పవర్, జూన్ 16:**
వై.రామవరం కర్షక పరిషత్ మాజీ అధ్యక్షుడు వెదుళ్ళ చంద్రారెడ్డి మృతి చెందారని వైయస్సార్సీపి స్టేట్ బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ బి.సత్యనారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వెదుళ్ళ చంద్రారెడ్డి వై.రామవరం కర్షక పరిషత్ అధ్యక్షులు( పి ఎ సి ఎస్ ) గాను , కే.ఎర్రగొండ మనసబుగాను, రాయిపల్లి విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ గా పనిచేసి పదవి విరమణ పొందారు అని తెలిపారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ స్వగ్రామం రేగడిపాలెంలో ఆదివారం రాత్రి మృతి చెందారని తెలిపారు. రాయవరం మనసబు (దత్తుడు )కి శిష్యుడు గాను, ఎల్లవరం సమితిలో చురుకైన కాంగ్రెస్ కార్యకర్తగాను పనిచేశారని తెలిపారు.ఇతనికి ఇద్దరు కుమారులు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారని తెలిపారు. ఆయన మృతి కుటుంబానికి తీరనిలోటు అని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరి ప్రార్థించు చున్నట్లు తెలిపారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో

# వరి విత్తనాలు పంపిణీ

**దేవీపట్నం,పెన్ పవర్,జూన్16:**
మండలంలో ఇందుకూరుపేట వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ శాఖ అధికారిని ఆర్.ప్రశాంతి ఆధ్వర్యంలో దేవీపట్నం మండలంలో రైతులకు ఖరీఫ్ 2025 వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మరిశేట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సబ్సిడీలో అందిస్తున్న విత్తనాలను ప్రతి రైతులు ఉపయోగించుకోవాలని,అధిక దిగుబడులు పొందాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని,వ్యవసాయ శాఖ అధికారులు మంచి విత్తనాలు,వ్యవసాయ సలహాలు,సౌకర్యాలు అందించాలని అధికారులను కోరారు.విత్తనాల కోసం రైతులు ఆధార్,రేషన్,పట్టాదారు పాస్ బుక్,జిరాక్స్ లు,ఫోన్ నెంబర్,తీసుకుని వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్లాలని రైతులందరూ గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు,జనసేన మండలాధ్యక్షులు,మాజీ మండల అధ్యక్షులు,మార్కెట్ యార్డ్ చైర్మన్,కార్యకర్తలు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# త్వరలో అభివృద్ధికి నోచుకోనున్న కమ్మిరెడ్డి పాలెం, వాడపాలెం రహదారి

**కొత్తపేట, పెన్ పవర్, జూన్16**
వైసిపి హయంలో నిర్లక్ష్యానికి గురైన రహదారుల నిర్మాణం, అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు.ఈసందర్భంగా ఈ రహదారిని సోమవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ,జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ పి రామకృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ డివిజనల్ ఆఫీసర్ ఏ.వి సూర్యనారాయణ లతో కలిసి పరిశీలించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించనున్న ఈ రహదారికి ఇటీవలే నిధులు మంజూరు అయ్యాయని కొత్తపేట నుంచి





వాడపాలెం వరకూ 3కోట్ల రూపాయలుతో త్వరలో నిర్మాణం చేపట్టనున్న ఆయన తెలిపారు.అత్యంత పారదర్శకంగా రహదారి నిర్మాణ పనులను చేపట్టి, త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో జె ఈ వీరభద్రరావు, తాసిల్దార్ రాంబాబు,త్సమా బాబు,బూసి జయలక్ష్మి భాస్కరరావు, అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటా వెలుగులు నింపుతున్న

# “తల్లికి వందనం”

## తల్లుల కళ్లలో ఆనందం

## రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుంకర పావని



**కాకినాడ సిటీ, పెన్ పవర్, జూన్16:**
గత వైసిపి పాలనలో కుదేలైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా ప్రణాళిక బద్ధంగా నెరవేర్చుకుంటూ వస్తుందని తల్లికి వందనం పథకం అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం గ్రాండ్ సక్సెస్ సాధించిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి సుంకర పావని అన్నారు.ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు,అదేవిధంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకు దక్కుతుందని ఆమె అన్నారు.వంద రోజులు పూర్తిగా శ్రమించి రాష్ట్రంలోని పాఠశాలల రికార్డులు పరిశీలించి ఈ పథకాన్ని వ్యూహాత్మకంగా అమలు చేసిన లోకేష్ బాబుకు ఈ ఘనత దక్కుతుందని ,తల్లికి వందనం పథకం అమలుతో రాష్ట్రంలోని ప్రతి తల్లుల మోముల్లో ఆనందం వెల్లివిరిసిందని అన్నారు. ఒక కుటుంబం నుండి ఎంతమంది పాఠశాలకు వెళ్లిన ఒక్కొక్కరికి 15,000 చొప్పున నేరుగా తల్లుల ఖాతాల్లో డబ్బు జమ అవడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుందని ,ప్రతిపక్షాలు విమర్శించడానికి తావు లేకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించిన యువ నేత నారా లోకేష్ బాబుకు ఈ సందర్భంగా ఆమె అభినందనలు తెలియజేశారు. కొన్ని ఖాతాలలో డబ్బు జమ కాకపోతే తల్లుల ఖాతాలు యాక్టివేషన్ లో లేనట్లేనని దానిని తిరిగి యాక్టివ్ చేసుకొని పది రోజుల్లో తిరిగి అప్లై చేసినట్లయితే నేరుగా ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని లోకేష్ ప్రకటించడం ప్రశంసనీయమని అన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు. ఈ పథకం ద్వారా సుమారు67,27,164 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని ఇక పిల్లల విద్యకు సంబంధించిన బాధ్యత తల్లులకు లేకుండా ప్రభుత్వమే ఆ బాధ్యత తీసుకుంటుందని ,ప్రతీ ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి పిల్లలకు విద్యను అందించడం ద్వారా మంచి భవిష్యత్తును ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేసారు.

## ఆత్రేయపురంలో అభివృద్ధి కార్యక్రమాలకు

# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు

## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం





**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 16**
గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఆత్రేయపురంలో 20.65లక్షల రూ,వ్యయంతో నిర్మించనున్న సీసీ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. అనంతరం రజకపేటలో 40 వేల లీటర్ల కెపాసిటీతో, 77లక్షల రూ,అంచనా విలువతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బండారు కాలనీలో 60వేల లీటర్ల కెపాసిటీతో, 84 లక్షల రూ,వ్యయంతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ కు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి కే ఎస్ ఎస్ వి రామన్, గ్రామ సర్పంచ్ గెడ్డం సుధా, ముదునూరి వెంకటరాజు, కరటూరి నరసింహారావు,ముళ్ళపూడి భాస్కరరావు, కుడప కృష్ణమూర్తి, కాయల జగన్నాథరావు, మద్దూరి సుబ్బారావు, పెండెం వెంకన్న, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అవసరాలు తీర్చేందుకే పిఎంజుగా ప్రోగ్రాం



**వై రామవరం, పెన్ పవర్, జూన్ 16 :**
గిరిజనుల అవసరాలు తీర్చేందుకు ప్రధానమంత్రి జూగా కార్యక్రమం పై సర్వే నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కే. బాపన్న దొర తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొండ రెడ్ల కోసమే ప్రత్యేకించి సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. మిగిలిన గిరిజనుల కోసం వారి యొక్క అవసరాల కోసం పీఎం జూగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆదివారం అన్ని సచివాలయాల పరిధిలో పీఎం జుగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.



## ఇచ్చిన డబ్బుకు రెట్టింపు డబ్బు వస్తుందని

# మోసం చేసే ముఠా అరెస్ట్

## రూ.4.20వేలు నగదు స్వాధీనం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 16:**
ఇచ్చిన డబ్బుకి రెట్టింపు డబ్బు ఇస్తామంటూ ఇద్దరి వద్ద లక్షల్లో సొమ్ము కాజేసిన ముఠాను తాడేపల్లిగూడెం పట్టణ పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి తాడేపల్లిగూడెం డిఎస్పి విశ్వనాథ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా టేకుల నాయక తండా కు చెందిన సోదా సోతు సాయికిరణ్, నాగరాజు, సింహాద్రి మోహన్ రావులు స్నేహితులు. భీమడోలుకు చెందిన ఆర్కే రెడ్డి అనే ఆనంద్ కు మోహన్ రావు స్నేహితుడు కావడంతో ఇద్దరు మధ్య సన్నిహితం ఉండడం వల్ల పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరుకు చెందిన నక్క సత్తిబాబు పరిచయమ య్యాడు. దీంతో మోహన్ రావుతో సత్తిబాబు మాట కలిపి తమ వద్ద మంచి డీల్ ఉందని తమకు కొంత సొమ్ము ఇస్తే దానికి రెట్టింపు వచ్చే మార్గం ఉందని నమ్మబలికాడు. అదే క్రమంలో సాయికిరణ్, మోహన్ రావు ఇద్దరు కలిసి అత్యాశకు పోయి కొంత డబ్బును ఈనెల 13వ తేదీన తాడేపల్లిగూడెం బస్టాండ్ సమీపంలోకి తీసుకువచ్చారు. దీంతో ఇది గమనించిన సత్తిబాబు, అతని స్నేహితుడు ఏలూరి ఆనంద్ వారిని కారులోకి పిలిచి డబ్బు చూపించాలని కోరారు. స్నేహితులే కదా అని వారి వెంట తెచ్చుకున్న డబ్బును వారికి చూపించి డీల్ కుదుర్చుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో తాడేపల్లిగూడెం కి చెందిన షేక్ సుభాని, జంగారెడ్డిగూడెం రామచంద్రాపురానికి చెందిన పిల్లిబోయిన గణేష్ అకస్మాత్తుగా కారులోకి ప్రవేశించి వారి వద్ద ఉన్న బ్లేడు కత్తితో బెదిరించి సాయికిరణ్ మోహన్ రావుల దగ్గర తెచ్చిన లక్షల్లో సొమ్ము లాక్కున్నారు. మోసపోయమని తెలుసుకున్న సాయికిరణ్ 15వ తేదీన పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



చేశారు. దీంతో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఆదేశాల మేరకు డి.ఎస్.పి డి విశ్వనాథ్ పర్యవేక్షణలో సిఐ ఆది ప్రసాద్, ఎస్సైలు బాలం శ్రీనివాస్, నాగరాజు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు నిర్వహించారు. ఈ దర్యాప్తులో నిందితులైన కోడూరు మండలం జిన్నూరుకు చెందిన నక్క సత్తిబాబు, భీమడోలు పాత అంబర్పేటకు చెందిన ఏలూరు ఆనంద్, జంగారెడ్డిగూడెం సమీపంలోని రామచంద్ర పురానికి చెందిన పిల్లిబోయిన గణేష్, తాడేపల్లిగూడెం సుబ్బారావు పేటకు చెందిన షేక్ సుభాని లను అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 4 లక్షల20వేలు స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. వాటితో పాటు చోరీకి ఉపయోగించిన రెండు అరల సూట్ కేస్, బ్యాగులు బ్లేడు కత్తి స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ వివరించారు. అత్యాశకు పోయి ప్రజలు ఎవరు మోసపోవద్దని డి.ఎస్.పి ప్రజలకు సూచించారు. ఈ కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన సిఐ ఆది ప్రసాద్, ఎస్ఐలు శ్రీనివాస్, నాగరాజు, సిబ్బందిని ఎస్పీ, డీఎస్పీ విశ్వనాథ్ అభినందించారు.

## జిల్లా అధికారులకు యోగా శిక్షణా కార్యక్రమం

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 16 :**
యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఉదయం స్థానిక జి ఆర్ టి గ్రాండ్ హెూటల్ లో ఆయుష్ శాఖ, జి ఆర్ టి గ్రాండ్ హెూటల్ సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడ పరిధిలోని జిల్లా అధికారులకు యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి యోగా తరగతులను ప్రారంభించారు. హాజరైన శిక్షణార్డులకు జిల్లా రెవెన్యూ అధికారి



అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు మాట్లాడుతూ యోగాంధ్ర 2025 కార్యక్రమం జూన్ 21 వ తేదీన ఉన్నందున మే 21 వ తేదీ నుండి జూన్ 21 వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఈ నెల రోజులైనా యోగాభ్యాసాన్ని నిత్యం కొనసాగించడం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలను పొందాలని కోరారు.అనంతరం యోగాచార్య చిట్టిబాబు ఆహూతులకు వివిధ యోగాసనాలు, ప్రాణాయామ ప్రక్రియల శిక్షణ నిర్వహించి, వాటి సాధన వల్ల కలిగే ఆరోగ్యం ప్రయోజనాలను వివరించారు. అలాగే బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు ధ్యానం, రాజయోగం అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యులు డా . మహ్మద్ షాహిద్ అలీ. , జి ఆర్ టి గ్రాండ్ హెూటల్ జి ఎం.శివ కృష్ణ, సేల్స్ మేనేజర్ అనిత ,జిల్లా అధికారులు, యోగ గురువులు, తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యోగ ప్రదర్శన చేసిన సాత్విక అందరిని మన్ననలు పొందారు.

## విద్య ద్వారానే పెను మార్పులు

### సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

**కాకినాడ, పెన్ పవర్ జూన్ 16:**
విజ్ఞానంతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారానే దేశంలో పెను విప్లవాత్మక మార్పులు వస్తాయని సిబిఐ విశ్రాంత జేడీ వివి లక్ష్మీనారాయణ అన్నారు. విలువలతో కూడిన విద్యుత్ అభ్యసించడం ద్వారా వారు దేశాభివృద్ధితో పాటుగా దేశ నిర్మాణానికి కూడా ఎంతో ఉపయోగపడతారని చెప్పారు. అందుకే బలమైన పునాదితో కూడిన విద్య చాలా అవసరమని జేడీ చెప్పారు. సోమవారం కాకినాడ గాంధీ నగర్లో ఉన్న భారతీయ విద్యా



భవన్కు చెందిన బాల వాటిక అనే కేంద్ర పాఠ్యాంశంతో కూడిన పాఠశాలను జేడీ ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యతోనే సమాజంలోనూ ఎంతో మార్పు వస్తుందన్నారు. భారతీయ విద్యా భవన్ దేశ విదేశాల్లో ఎంతోమందికి ఉన్నతమైన విద్యను అందించి వారిలో వృత్తి శిక్షణ, నైపుణ్యాభివృద్ధిని పెంచి దేశ నిర్మాణానికి ఎంతో విలువైన కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తోందన్నారు. ఈ పాఠశాలలో విజ్ఞానంతో పాటుగా కళలు, పరిజ్ఞానం వంటి పునాది నుంచే నేర్పుతారని జేడీ చెప్పారు. ఎంతో అనుభవం ఉన్న వారంతా మంచి విద్యను అందించాలని లక్ష్యంతో భారతీయ విద్యా భవన్ బాల ఆధ్వర్యంలో బాల వాటిక (ప్రీస్కూల్) ప్రారంభించి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించే వారికి ఉన్నత విలువలతో చదువు చెప్పి వారిని ఉన్నత స్థితికి తీసుకెళ్లడమే లక్ష్యంగా తామంతా పనిచేస్తామని ఆశ్రమ పాఠశాల మాజీ చైర్మన్ డివి కృష్ణంరాజు తెలిపారు.ఈ సమావేశంలో పి రఘుపతి రాజు, యు విశ్వనాథరాజు పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్యను పెంచాలి

### హెచ్ఎంల సమావేశంలో ఎంఇఓ హనుమ

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 16:**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి హనుమ ఆదేశించారు.తాడేపల్లిగూడెంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యా యులతో సమీక్షా సమావేశాన్ని ఆయన సోమవారం నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పాఠశాలల వ్యవస్థీకరణ విధానం ప్రకారం



పాఠశాలలు పనిచేయాలని కోరారు. పాఠశాలలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచుటకు ఉపాధ్యాయులు అందరు కృషి చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విధానాల్లో భాగంగా విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అనేక పథకాలు తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యం, మనబడి మన భవిష్యత్తు పథకం ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పన విద్యార్థుల శ్రేయస్సు కోసం ఎంతో ఖర్చు పెడుతుందని ఎంఇఓ వివరించారు. ఉపాధ్యాయులు అందరూ బడి వయసు కలిగిన ప్రతి విద్యార్థి ఇంటికి వెళ్లి ప్రభుత్వ విద్యా పథకాలు తెలియజేయాలని ఆదేశించారు. డ్రాప్ ఔట్స్ లేని మండలంగా తీర్చిదిద్దాలి హనుమ కోరారు. ప్రతి పాఠశాలలో, అందరూ ఉపాధ్యాయులు పాఠశాల విద్యా క్యాలెండర్ను విధిగా అమలు చేయాలని తెలిపారు. జులై 5వ తేదీన నిర్వహించి మెగా పేరెంట్స్ డే ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు మైనం సత్యనారాయణ, ఎస్.కె లాల్ బీబీ, బ్రహ్మం, కృష్ణారావు, ఎన్ శ్రీనివాస రావు, కనకదుర్గ, ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పి లు పాల్గొన్నారు.



### ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం

# మూన్నాళ్ళ ముచ్చటే

## నాణ్యతా లోపం రోడ్లు, వృధా అవుతున్న ప్రజాధనం









**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 16:**
మండల పరిధిలో నూతనంగా నిర్మించిన ఆర్ అండ్ బి రోడ్లు మూన్నాళ్ళ ముచ్చటే అయ్యింది. ఆంధ్రప్రదేశ్లో ఆరేళ్ల క్రితం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల నిర్మాణాన్ని గాలికి వదిలేసింది. గుంతల రోడ్లతో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్న కనీసం ప్యాచ్ వర్క్ ల కూడా చేయించలేదు. ఆఖరికి ఆర్ అండ్ బి రోడ్లన్నీ పుంత రోడ్లను తలపించే విధంగా పెద్ద పెద్ద గోతులతో రోడ్లపై నడవలేని స్థితికి చేరాయి. వచ్చిన వెంటనే రాష్ట్రంలో రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పట్టణాల దగ్గర నుండి పల్లెల వరకు రోడ్లు నిర్మిస్తూ వస్తుంది. కానీ ఏలేశ్వరం మండలంలో ఆర్ అండ్ బి రోడ్ లు నిర్మించి కనీసం 9 నెలల కాలం కూడా కాలేదు అప్పుడే శిధిలావస్థకు చేరుకుంటున్నాయి. యర్రవరం వద్ద ఏలేశ్వరం వైపు వచ్చే ఆర్ అండ్ బి రోడ్డు పెద్ద పెద్ద గోతులతో శిధిలావస్థకు చేరుకుంటుంది. రోడ్డుపై లేచిపోయిన కంకర రోడ్డు నిర్మాణ నాణ్యతా లోపాన్ని ప్రశ్నిస్తుంది. ఏలేశ్వరం వైపుకు ఆర్ అండ్ బి రహదారిపై ప్రయాణం చేసే కొలది అక్కడక్కడ భూమిలోకి కుంగిన రోడ్డు చిన్న చిన్న గుంతలు దర్శనమిస్తూనే ఉంటాయి. అలాగే స్థానిక బాలాజీ చౌక్ సెంటర్ నాలుగు కూడళ్ళ లో రోడ్డు శిధిలమవుతుండడం రోడ్డు నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యం , కాంట్రాక్టర్ స్వార్థం దర్శనమిస్తుంది. ఇక నర్సీపట్నం వైపు వెళ్లే రహదారి వెంకట సూర్య థియేటర్ వద్ద నుండి ఇక గోతులమయమే. అలాగే బ్రాందీ షాప్ ఏరియా, పెట్రోల్ బంక్ ఏరియాలో రోడ్డు పెద్దపెద్ద గోతులు ఏర్పడి కంకర రాళ్లు రోడ్డుపైకి చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. క్వారీ పేట దగ్గర నుండి సిరాయవరం వరకు రోడ్డు నిర్మాణం నాణ్యత లోపంతో నిర్మించినట్టే ఉంటుంది. ఇలా మూణ్ణాళ్ళకే శిధిలమవుతున్న రోడ్లను చూసి, ప్రజాధనం వృధా అవుతుంది అని బాధపడడమేనా? లేక రోడ్లు నిర్మించిన అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలు ఏమైనా తీసుకుంటారా? అనేది ప్రభుత్వ విధానంపై ఆధారపడి ఉంటుంది. ఏది ఏమైనా నిర్లక్ష్యంగా రోడ్లు నిర్మించడానికి కారణమైన అధికారుల పైన, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ నాణ్యత ప్రమాణాలు లేని రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకొని, ప్రజాధనాన్ని రాబట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ తేజేశ్వరరావుకు

# ఉత్తమ బ్లడ్ మోటివేటర్ అవార్డు

## అభినందించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు






**కాకినాడ.పెన్ పవర్ జూన్ 16 :**
స్థానిక ఆదిత్య డిగ్రీ , పీ జీ కళాశాల తెలుగు విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి తేజేశ్వరరావు ను ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు అభినందించారు. భారత రెడ్ క్రాస్ సొసైటీ ప్రతిష్టాత్మకమైన సేవాఅవార్డులను ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం గుంటూరు నగరంపాలెం లోని భారతీయ విద్యా భవన్ లో జరిగిన కార్యక్రమంలో అందించారు. సేవ విభాగంలో వివిధ కేటగిరీలలో ఉత్తమ సేవలు అందించిన వారికి పురస్కారాలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కాకినాడ ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి టి తేజేశ్వరరావుకు కార్యక్రమ ముఖ్య అతిథి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా " ఉత్తమ బ్లడ్ మోటివేటర్" అవార్డును అందించారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తేజేశ్వరరావును అభినందించి మాట్లాడుతూ రక్తదానం చేయడం ఒక ఆరోగ్యకరమైన అలవాటు అని అన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలలో ఎన్ఎస్ఎస్ విభాగాల ద్వారా తరచుగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తుంటామని అన్నారు. సేవా కార్యక్రమాల్లో ఆదిత్య విద్యా సంస్థలు ఎప్పుడూ ముందుంటాయని తెలిపారు.తలాసీమియా రోగుల కోసం రక్తదానంపై ప్రజల్లో, విద్యార్థులలో అవగాహన పెంచడంలో క్రియాశీలంగా ఆదిత్య ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. తేజేశ్వరరావు 22 సార్లు రక్తదానం చేయడమే కాకుండా వేలాది మందిని రక్తదాతలుగా చైతన్యవంతులను చేస్తున్నారని అన్నారు.తేజేశ్వరరావు మాట్లాడుతూ ఉత్తమ సేవా పురస్కారాలకు ఎంపిక చేసిన రెడ్ క్రాస్ సంస్థ ప్రధాన కార్యదర్శి ఎ. కె. పరీడ కు, రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావుకు, వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డికి , కాకినాడ ఐ ఆర్ సి ఎస్ వారికి ధన్యవాదాలు తెలిపారు. తలసీమియా రోగుల కోసం రక్తదానం చేయడానికి మరింత మందిని చైతన్య పరుస్తానని అన్నారు.ఈ సందర్భంగా పురస్కార గ్రహీత తేజేశ్వరరావును ఆదిత్య విశ్వవిద్యాలయ చాన్సర్, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి , డైరెక్టర్ డాక్టర్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సి సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి ,అధ్యాపకులు అభినందించారు.

## ప్రత్తిపాడు మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జోకా అమృత

**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూన్ 16 :**
ప్రత్తిపాడు మండలం వ్యవసాయ శాఖాధికారిణిగా జోకా అమృత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రత్తిపాడు మండల పరిధిలో ఉన్న రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక చొరవ చూపుతానని ఏవో జోకా అమృత తెలిపారు. ఇప్పటి వరకు వ్యవసాయ శాఖాధికారిగా పనిచేసిన గంగాధర్ బదిలీపై వెళ్లడంతో కిర్లంపూడి నుంచి బదిలీ పై ప్రత్తిపాడు వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏవో జోకా అమృత స్థానిక వ్యవసాయ సిబ్బందితో సమావేశమై మాట్లాడుతూ సమన్వయంతో విధులు నిర్వహించి, రైతులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఎప్పుడు అందు బాటులో ఉంటూ ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవ గాహన కల్పించాలన్నారు. అనంతరం ఆమెను వ్యవ సాయ సిబ్బంది పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.



# జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం

## జగన్ పథకాలు రాష్ట్రాన్ని దెబ్బతీశాయని అంటూనే.. అవే పథకాలను కొనసాగిస్తున్నారా?

### చంద్రబాబుకు తోట త్రిమూర్తులు సూటిప్రశ్న

మండపేట. పెన్ పవర్. జూన్ 16:
గత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని ప్రచారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు అదే పథకాలను పేర్లు మార్చి ఎందుకు కొనసాగిస్తున్నారని శాసనమండలి సభ్యుడు తోట త్రిమూర్తులు సూటిగా ప్రశ్నించారు. సోమవారం మండపేట విజయలక్ష్మి నగర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ హయాంలో రాష్ట్రంలో పేదలు ఎంతో ఆనందంగా జీవించేవారు. కానీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన తర్వాత పేదలకు సంక్షేమ ఫలాలు అందక ఎన్నో ఇబ్బందులు తలెత్తాయంటూ ధ్వజమెత్తారు. గతంలో ఈ పథకాల వల్ల రాష్ట్రం శ్రీలంక అవుతుందని గ్లోబల్ ప్రచారం చేసిన చంద్రబాబు ఇప్పుడు వాటినే పేర్లు మార్చి అమలు చేయడాన్ని తోట త్రిమూర్తులు తీవ్రంగా తప్పుబట్టారు. వైయస్ జగన్ అవలంబించిన సంక్షేమ విధానాలను తాము కొనసాగించకపోతే, ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా జగన్ అంటే నమ్మకం – చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. గత ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అరాచకాలను ఈ పుస్తకంలో వివరించారు.



**వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలపై దాడులు..**రాష్ట్రవ్యాప్తంగా 766 మంది వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలపై దాడులు జరిగాయన్నారు. 390 మంది హత్యలు, 203 మంది మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులు, 2466 అక్రమ కేసులు, 500 మంది జైలుకు పంపారని ఆయన తెలిపారు. 249 సోషల్ మీడియా యాక్టివిస్టులపై 729 కేసులు – 79 మంది జైలులో పెట్టించారని అన్నారు. 11 మంది జర్నలిస్టులపై భౌతిక దాడులు, 63 మంది పై కేసులు, 8 మందిని జైలులో పెట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పని చేసినా పేదల కోసం ఒక్క ఉచిత పథకం అమలు జరపలేదని ఆక్షేపించారు. వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన పథకాలకు కొత్త పేర్లు పెట్టడం తప్ప ఊడబొడిసిందేమీ లేదన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల శ్రేయస్సు కోసం కొత్త పథకాలు తీసుకురావాలనే ఆలోచనే లేదని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో చైర్‌పర్సన్ ప్రతివాద నూక దుర్గారాణి, వైసీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాజబాబు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, ఎంపీపీలు నౌడు వెంకటరమణ, ఉండమట్ల శ్రీనివాసు, ప్రసాద్, అర్బన్ రూరల్ కన్వీనర్లు ముమ్మిడివరపు బాపిరాజు, పిల్లా వీరబాబు, సిరిపురపు శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కైగాల సోదరులను పరామర్శించిన జనసేన పార్టీ నాయకులు



తాళ్ళపూడి, పెన్ పవర్, జూన్ 16:
వేగేశ్వరపురం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు కైగాల రాంబాబు, కైగాల శ్రీనివాసరావుల మాతృమూర్తి కైగాల రత్తమ్మ(92) ఇటీవల స్వర్గస్తులైనారు. ఈ నేపధ్యంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు గంటా కృష్ణ ఆధ్వర్యంలో పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కైగాల సోదరులను పరామర్శించారు. జనసేన పార్టీ వేగేశ్వరపురం గ్రామ అధ్యక్షులు దేవన సత్యనారాయణ, మద్దూరు సర్పంచ్ ఉప్పులూరి బాబ్జి, నాయకులు పి.కె.రంగారావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# గుర్రాజు కుంట వద్ద చెత్త డంపింగ్ నిలిపివేయాలి

## సామాజిక కార్యకర్త ఎస్ డి నాసర్ పాషా





టీ నర్సాపురం, పెన్ పవర్, జూన్ 16:
చింతలపూడి టి నరసాపురం ప్రధాన రహదారిలో గుర్రాజు కుంట వద్ద చెత్త డంపింగ్ నిలిపివేయాలి. చింతలపూడి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా అనంతరం అధికారులకు వినతి పత్రాలు అందజేసారు.టీ నర్సాపురం రోడ్డులో గుర్రాజు కుంట వద్ద చెత్త డంపింగ్ నిలిపివేయాలని, పోసిన చెత్త క్లియర్ చేయాలని చింతలపూడి మున్సిపాలిటీ అధికారులకు రెవెన్యూ అధికారులకు పలు గ్రీవెన్స్ ల ద్వారా ఎన్నిసార్లు మొత్తుకున్నా చెత్త డంపింగ్ నిలిపి వేయకపోగా రాకపోకలకు అంతరాయంగా చెత్త డంపింగ్ చేస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించాలని డిమాండ్ చేసారు. టీ నర్సాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త సింగరేణి కార్మిక నాయకులు సేవారత్న జాతీయ అవార్డు గ్రహీత యస్ డి నా సర్ పాషా సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా చింతలపూడి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ డిఎల్ ప్రమద్వరకు చింతలపూడి మున్సిపల్ కమిషనర్ రాంబాబు కు వినతి పత్రాలు అందజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే ఆందోళన తప్పదని తెలిపారు. అదే విధంగా వర్షాకాలం ప్రారంభం కాబోతుందని దయచేసి చింతలపూడి టి నర్సాపురం రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభించాలని కూడా ప్రభుత్వాన్ని ఆయన కోరారు. టీ నర్సాపురం చింతలపూడి ప్రయాణం అంటేనే టీ నర్సాపురం మండల ప్రజలు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన వాపోయారు. తక్షణమే గుంతలు పూడ్చటానికి తగు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

# నూతన వాహన చట్ట ప్రకారం చర్యలు

## సిఐ విద్యాసాగర్



ఆలమూరు, పెన్ పవర్, జూన్ 16
ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వాహన చట్టం ప్రకారం నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్ హెచ్చరించారు. 216 ఏ జాతీయ రహదారిపై మండలంలోని జొన్నాడ సెంటర్ వద్ద తన సిబ్బందితో సోమవారం ఆయన వాహన తనిఖీలు నిర్వహించారు. తనిఖీ లలో భాగముగా పరిమితిని మించి అధిక లోడ్ వేసుకొని వచ్చుచున్న వాహనానికి 20,000 రూపాయల జరిమానా విధించగా, వాహన డ్రైవరు జరిమానాను మీ సేవ కేంద్రం ద్వారా చెల్లింపులు చేసి రసీదు చూపించిన తర్వాత వాహనాన్ని వదలి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు అందరూ డ్రైవింగ్ లైసెన్సులను, ఇన్సూరెన్స్ కలిగి ఉండేలా చూసుకోవాలన్నారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ లను తప్పక ధరించాలన్నారు. అదే విధముగా పరిమితికి మించి అధిక లోడ్ లను అనుమతించవద్దని వాహనదారులకు సూచించారు. అతిక్రమించిన వారిపై నూతన వాహన చట్టం ప్రకారం జరిమానాలు విధించబడతాయని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ



ఆలమూరు, పెన్ పవర్, జూన్ 16
మండలంలోని జొన్నాడ గ్రామంలో ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను సోమవారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ మెర్ల శ్రీనివాస్ అధ్యక్షతన, ప్రధానోపాధ్యాయులు అనంత శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు విద్యార్థులకు అందజేశారు. పంపిణీ చేసిన మిత్ర కిట్లను వారు పరిశీలించారు. అందించిన పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బూట్లు, సాక్సులు, డిక్షనరీలు, బ్యాగులు, బెల్టులు సంఖ్యను అడిగి తెలుసుకున్నారు.ఉచితంగా అందిస్తున్న ఈ పాఠ్యపుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. అలాగే రాబోయే కాలంలో పదో తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్టా శ్రీనివాస్,ద్వారంపూడి నాగేంద్ర సత్యనారాయణ రెడ్డి (దొరబాబు), తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను), గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి), తాడి మెహర్ ఆదిత్య రెడ్డి, నల్లమిల్లి రామారెడ్డి, జనిపల్లి సుబ్రహ్మణ్యం, చింతలపూడి శ్రీనివాస్, చెల్లె ప్రేమ్ కుమార్, మల్లిడి సూర్యనారాయణ రెడ్డి ,పోలినాటి కుమార్ బాబు, యాళ్ళ వినోద్ పలువురు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయాధికారిగా ధర్మప్రసాద్

అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 16
మండల వ్యవసాయాధికారిగా కె. ధర్మప్రసాద్ ఉద్యోగ బాధ్యతలను సోమవారం స్వీకరించారు. సాధారణ బదిలీ భాగంగా అమలాపురంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. అలాగే ఏఈఓగా జి.శివమోహన్ అల్లవరం నుండి అంబాజీపేటకు బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఏఓ డి.విజయ్ కుమార్, ఏఈఓ డి, దుర్గారావు భూసార పరీక్షా కేంద్రానికి బదిలీ అయ్యారు.



## మండపేట పట్టణ తెదేపా సంస్థాగత ఎన్నికల

# అబ్జర్వర్‌గా వంటిపల్లి సతీష్



ఆలమూరు, పెన్ పవర్, జూన్ 16
మండపేట పట్టణ తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల అబ్జర్వర్ గా ఆలమూరుకు చెందిన ప్రముఖ తెలుగుదేశం నాయకుడు, సొసైటీ మాజీ చైర్మన్ వంటిపల్లి సతీష్ నియమితులయ్యారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆదేశాల మేరకు అబ్జర్వర్ గా సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. వంటిపల్లి సతీష్ కు పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

# రైతులకు మేలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం : ఎమ్మెల్యే పితాని

## నెలాఖరు లోపు ధాన్యం సొమ్ములు చెల్లింపు

పెనుమంట్ర, పెన్ పవర్, జూన్ -16:
నెలాఖరు లోపు ధాన్యం సొమ్ములు రైతులు ఖాతాల్లోకి జమా కానున్నాయని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆచంట మండలంపెనుమంచిలి, శేషమ్మ చెరువు గ్రామాల్లో పల్లె పల్లెకు మన పితాని కార్యక్రమంలో భాగంగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ కూటమి రాకతో రాష్ట్రంలో రౌడీ పాలనకు స్వస్తి పలికి సంక్షేమ పాలన సాగిస్తున్నామని అన్నారు. ప్రజలకు జవాబు దారితనంగా పనిచేస్తూ ప్రజల ముందుకు ధైర్యంగా వచ్చి గ్రామాల్లో సమస్యలు అడిగి తెలుసుకుంటు న్నామని ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.ఈ ఏడాది పంట దిగుబడి అధికంగా ఉండడంతో కొంతమేర రైతులకు సొమ్ములు చెల్లింపులో జాప్యం జరిగిందని ఈ సమస్యను అధిగమించి నెలాఖరులోపు మిగిలిన రైతులకు సొమ్ములు చెల్లిస్తామని ఎమ్మెల్యే పితాని అన్నారు. త్వరలో రైతులకు భరోసా కింద నిధులు విడుదల చేయడానికి ఏర్పాటు చేశామని అన్నారు. గత ప్రభుత్వంలో నీటిపారుదల వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని పంట కాలువలలో చెత్తతూడు కూడా తొలగించలేదని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పంట కాలువల ప్రక్షాళన కార్యక్రమం వేగవంతంగా జరుగుతుందని అన్నారు. అర్హత ఉంటే చాలు కుల మత భేదాలకు అతీతంగా పథకాలు అందిస్తున్నామని స్పష్టం చేశారు.వైసిపి నేతలు వెన్నుపోటు కార్యక్రమం నిర్వహించడాన్ని ఎమ్మెల్యే పితాని ఎద్దేవా చేశారు. ఒకపక్క తల్లికి మరోపక్క చెల్లికి ఆస్తి పంపకాల్లో వెన్నుపోటు పొడిచి ప్రజల ముందుకు వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెన్నుపోటు కార్యక్రమం నిర్వహించడం విడ్డూరంగా ఉందని అన్నారు. తల్లికి వందనం ద్వారా ఆచంట మండలంలో 8 కోట్ల 44 లక్షలు తల్లుల ఖాతాల్లో జం చేసామని ఇంకా ఎవరైనా రాకపోతే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణేశుల శేషవేణి, వైస్ ఎంపీపీ తాళం శ్రీనివాసు, సిద్ధాంతం డిసి చైర్మన్ తమ్మినీడి ప్రసాద్, మార్టేరు డిసి చైర్మన్ జక్కంశెట్టి సత్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు చిలుకూరి సీతారాం, మాజీ అధ్యక్షుడు కేతమీరయ్య, మండల జనసేన అధ్యక్షుడు జవ్వాది బాలాజీ శ్రీనివాసు,బిజెపి మండల అధ్యక్షులు నేదునూరి శ్రీను బాబు,ఎంపీడీవో కృష్ణమోహన్ డిప్యూటీ తహసిల్దార్ సోమేశ్వరరావు వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# జొన్నకూటి కుటుంబానికి తుమ్మలపల్లి రమేష్ పరామర్శ



కిర్లంపూడి, పెన్ పవర్,జూన్ 16
మండలం కేంద్రమైన కిర్లంపూడి గ్రామానికి చెందిన జొన్నకూటి నాగేశ్వరరావు కుటుంబానికి జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ సోమవారం పరామర్శించారు. నాగేశ్వరరావు కుమారుడు లోవ ఇటీవల ఆపరేషన్ చేయించుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న తుమ్మలపల్లి రమేష్ సోమవారం పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు,యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట నాగపోయిన శివ, కల్కి భగవాన్, పాఠంశెట్టి రమేష్,గుంటముక్కల చిన్న, కొలమూరి భద్ర, కొలమూరి బుజ్జి, రేవూరి శ్రీను పద్మారాజ్, వంశీ తదితరులు ఉన్నారు.

# దాతల సహకారంతో అదనపు తరగతి గదులు

టి.నరసాపురం, పెన్ పవర్, జూన్ 16:
తిరుమలదేవిపేట గ్రామంలో ఎంపీ యూపీ పాఠశాల నుండి పాఠశాల గా(1 – 9) అప్ గ్రేడ్ అయినది దీన్ని నిర్మాణానికి అదనపు తరగతుల గదులు అవసరం అయినందున కిర్తిశేషులు తోట సుబ్బారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు తెలుగుదేశం రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ ఆర్థిక సహకారంతో నిర్మించిన అదనపు తరగతి గదులను సోమవారంటీడీపీ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో టి.డి.పి రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరావు ,మండల విద్యాశాఖ అధికారి టి రామ్మూర్తి, పాఠశాల సిబ్బంది,గ్రామ పెద్దలు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైస్సార్సీపీ తోనే ప్రజలకు మేలు, టీడీపీ అంటే మోసం



**పెనుమంట్ర, పెన్ పవర్, జూన్ 16:**
ప్రజా మేలు వైస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యం అని, చంద్రబాబు అంటే మోసం అని మాజీ మంత్రి, చెరుకువాడ శ్రీ రంగనాథరాజు అన్నారు. పోడూరు మండలం తూర్పుపాలెం కార్యాలయంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన ప్రభుత్వ వైఫల్యాలపై పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీ రంగనాథరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెరుకువాడ పుస్తకంలో పలు అంశాలు, అరాచకాలు దుర్మార్గాలు, దిగజారిన లా-అండ్ ఆర్డర్, రెడ్ బుక్కు రాజ్యాంగం, తీవ్ర అధికార దుర్వినియోగం, తప్పుడు కేసులు, మహిళలు చిన్నారులపై గోరాలు, చంద్రబాబు మరోసారి అట్టర్ ఫ్లాప్, బాబు మేనిఫెస్టో చెత్తబుట్టలోకి, ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం, కూటమి డైవర్షన్ పాలిటిక్స్, విద్యా వైద్యం వ్యవసాయం నిర్వీర్యం, పారిశ్రామిక రంగం వెలవెల, ఉద్యోగాలు వేసుడు లేదు పీకుడే, ప్రభుత్వ ఉద్యోగుల ఆశలు ఆవిరి, అంతులేని అవినీతి, దుబార, 2019-2020 లో జగన్ చరిత్ర గతిని మార్చిన అవసరాన్ని లిఖించి, ప్రజా గొంతుకై 2024-2025 లో వైయస్ జగన్మోహన్ రెడ్డి, నమ్మకం మోసం, సత్యమేవ జయతే, అబద్ధాలు నిజాలు అనే విషయాలను వైకాపా నాయకులు, వైకాపా నాయకులు, కార్యకర్తలతో ప్రస్తావించారు. పుస్తకంలో పొందుపరిచిన విషయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజల సైబర్ మోసలపై అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ ఐ కట్టా వెంకటరమణ



**పెనుమంట్ర, పెన్ పవర్, జూన్-16:**
ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కట్టా వెంకటరమణ అన్నారు. ఆచంట మండలం పెనుమంచిలి గ్రామంలో పల్లె పల్లెకు పితాని కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో అందరికీ తల్లి కి వందనం డబ్బులు పడటం అభినందనీయం అన్నారు. ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ లు అడిగితే చెప్పవద్దు అన్నారు. సైబర్ మోసాలు గురి కావద్దని ఆయన అన్నారు. బ్యాంకు వెళ్లి మీ అమౌంట్ లు చెక్ చేసుకోవాలన్నారు. బ్యాంక్ అధికారులు ఎవరూ ఫోన్ చేయరని అన్నారు. అలాగే మైనర్లకు 18 సంవత్సరాలు లోపు వాళ్ళకి బైక్ ఇస్తే రూ. 10000 నుండి రూ. 20.00 వేల వరకు పెనాల్టీ పడుతుందన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ఆయన అన్నారు. ప్రమాదాల బారిన పడుకోకుండా చూసుకోవాలన్నారు.

# టీడీపీ మండల కమిటీ నియామకం



**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 16 :**
తెలుగుదేశం పార్టీ పెద్దాపురం మండల అధ్యక్షుడుగా మొయిళ్ళ కృష్ణమూర్తి, కార్యదర్శిగా గుత్తుల సూర్యావతి నియమితులయ్యారు. మండల పరిధిలోని తిరుపతి గ్రామానికి చెందిన కృష్ణమూర్తి ప్రస్తుతం తిరుపతి గ్రామ సర్పంచ్ గా కొనసాగుతున్నారు. అలాగే కట్టమూరు గ్రామానికి చెందిన గుత్తుల సూర్యావతి గతంలో కట్టమూరు ఎంపీటీసీగా పనిచేశారు. ప్రస్తుతం ఆమె ఏఎంసి డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, పలువురు నాయకులు వారిని అభినందించారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 16 :**
పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని పలువురు నాయకులు పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దాపురం పట్టణ పరిధిలోని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షిస్తేనే మానవజాతికి మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ ఒక్కరూ కలిసి రావాలని, ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. భూమి మీద ఉన్న ప్రతీ జీవకోటికి ప్రాణాధారం చెట్లు అని, అలాంటిది మ్మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందని, వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలంటే పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి జి. మధుకర్, బిట్ర శ్రీమన్నారాయణ, దయాకర్ రెడ్డి, పార్టీ జోనల్ ఇంఛార్జి కాశీవిశ్వనాథ్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మాజీ అధ్యక్షుడు మాలకొండయ్య, కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, నియోజకవర్గ కార్యక్రమ ఇంఛార్జి డాక్టర్ గౌరకపూడి చిన్నయ్య దొర, పెద్దాపురం పట్టణ అధ్యక్షుడు బొలిశెట్టి రాంకుమార్, మండల అధ్యక్షుడు పోతుల ప్రభాకర్, సామర్లకోట పట్టణాధ్యక్షుడు పుప్పాల నాగ గోవిందు, సీనియర్ నాయకులు దుర్గా మోహనరావు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# చాకచక్యంగా అంతర్ జాతీయ నేరగాడు అరెస్టు










### - పలు రాష్ట్రాల్లో 90కి పైగా కేసులు

**కోరుకొండ, సీతానగరం, పెన్ పవర్ 16:**
చాకచక్యంగా అంతర్ జాతీయ నేరగాడు అరెస్టు చేసిన హెడ్ కానిస్టేబుల్ ఉదయ్ భాస్కర్, కానిస్టేబుల్ ప్రసాద్. కోరుకొండ మండలం కోరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం కోరుకొండ పరిధిలో నివాసం ఉంటు అనేక రాష్ట్రాల్లో ఇంటి నేరాలు , గంజాయి అక్రమ రవాణా కరుడు కట్టిన అంతర్ జాతీయ నేరగాడుగా పేరు గాంచిన " కాళ్ల నరేష్ " అత్యంత చాక చక్యంగా ఉన్నత అధికారుల సూచనలు మేరకు హెడ్ కానిస్టేబుల్ యేరిచర్ల ఉదయ్ భాస్కర్ , కానిస్టేబుల్ ఎస్. ఆర్. డి. వి. ప్రసాద్ సహాసోపేతగా పట్టుకున్నారు. ఈ అంతర్ జాతీయ నేరగాడు కాళ్ల నరేష్ పై పలు రాష్ట్రాల్లో సుమారు 90 కేసులు పై భడి వున్నాయి. ఈ నేరగాడిని పట్టుకోవ టానికి ఇప్పటికే కర్ణాటక, ఇతర కొన్ని రాష్ట్రాల్లో ఆ రాష్ట్ర పోలీస్ లు పట్టుకోవటానికి అవిశ్రాంతంగా తిరుగుతున్నారు. కాళ్ల నరేష్ మోస్ట్ వాంటెడ్ నేరగాడిగా పేరుగాంచి అనేక ప్రాంతాల పోలీస్ లను ముప్పు తిప్పలు పెడుతున్నాడు . కాళ్ళ నరేష్ ను కోరుకొండ పోలీస్ లు పట్టుకోవటంలో పోలీసులు ప్రతిష్ట ఇతర రాష్ట్రాలకు వ్యాపించింది. కోరుకొండ పోలీస్ సర్కిల్ హెడ్ కానిస్టేబుల్ ఉదయ్ భాస్కర్ నేరస్తులకు సింహ స్వప్నంగా మారారు . వీరిని నేరాల కట్టడిలో ఎంతగానో ప్రోత్సహిస్తున్న తూర్పుగోదావరి జిల్లా ఎస్ పి , నార్త్ జోన్ డి ఎస్ పి, కోరుకొండ సి ఐ, ఎస్ ఐ లను కోరుకొండ మండల ప్రజలు కితాబులతో ముంచేత్తుతున్నారు.

# మరిడమ్మ జాతర మహోత్సవాలను విజయవంతం చేయాలి

### పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి



**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 16 :**
ఆషాడ మాసంలో ప్రారంభం కానున్న మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి పేర్కొన్నారు. ఈ నెల 24 నుంచి వచ్చే నెల 31వ తేదీ వరకు నిర్వహించనున్న మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల ఏర్పాట్లపై సోమవారం ఆలయ ప్రాంగణంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి అధ్యక్షతన వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆర్డీవో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతరకు సంబంధించిన రవాణా, పార్కింగ్, భక్తులకు వసతి, త్రాగునీరు సరఫరా, విద్యుత్ సరఫరా, బందోబస్తు, ఆరోగ్యం, పారిశుధ్య నిర్వహణ, క్రౌడ్ మేనేజ్‌మెంట్, క్యూలైన్ల నిర్వహణ, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, సూచికల ఏర్పాటు, జాతరకు సంబంధించిన ప్రచారం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీరమణి మాట్లాడుతూ జాతర మహోత్సవాల్లో సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్ల కోసం ఉద్దేశించిన యాక్షన్ ప్లాన్ ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. జాతరకు అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు సహకారం అందించేందుకు, తగిన గైడెన్స్ ఇచ్చేందుకు వీలుగా మే ఐ హెల్ప్ యూ సెంటర్లను ఏర్పాటు చేయాలని, అలాగే పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం జరిగేలా చూడాలని అన్నారు. జాతరలో నిరంతరం వైద్య సేవలు అందించేందుకు వీలుగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పని చేసేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలు, బస్టాండ్ వద్ద భక్తుల సౌకర్యార్థం త్రాగునీరును అందుబాటులో ఉంచాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్, ఆలయ పరిసరాలలో పార్కింగ్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, అలాగే జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను ఆదేశించారు. అత్యంత మహిమాన్విత క్షేత్రంగా దేశవ్యాప్తంగా మంచి పేరు గుర్తింపు పొందిన మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలి రానున్నందున ఏర్పాట్లలో ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా జాతర ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టి విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐ వి. మౌనిక, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రాజేష్, విద్యుత్ శాఖ ఎఈ సుబ్బారావు, మున్సిపల్ శానిటరీ ఇనస్పెక్టర్ బి. ఆదినారాయణ, ఆలయ సిబ్బంది రమణ, వేద పండితులు ఇంద్రగంటి ప్రసాద్ శర్మ, నాగదేవర వెంకట శాస్త్రి, మున్సిపల్ కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్, జనసేన పార్టీ పెద్దాపురం పట్టణ అధ్యక్షుడు పోలమరశెట్టి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అడపా భరత్ ప్రమాణ స్వీకారం





**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 16:**
జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా అడపా భరత్ కుమార్, వైస్ చైర్మన్ గా బుదిరెడ్డి శ్రీనివాస్, డైరెక్టర్లుగా బొదిరెడ్ల సుబ్బారావు, సుంకవిల్లి రాజు, యర్రంశెట్టి వెంకటలక్ష్మి, కదారి లక్ష్మి, పీల వెంకటలక్ష్మి, గుమ్మల అనంతలక్ష్మి, నల్లమాటి మాధురి, దిబ్బ నాగమణి, మూర్ల నాగలక్ష్మి, పిడుగు జయ బాబు, షేక్ వల్లి, సింగలూరి రామ్ దీప్, జమిని దుర్గాప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా మార్కెట్ కమిటీ భవనంలో యనమల రామకృష్ణుడు, జ్యోతుల నెహ్రూ సమక్షంలో రిజిస్టర్లో సంతకాలు చేసి అక్కడ నుండి భారీ ఊరేగింపుతో జగ్గంపేట గ్రామదేవత రావులమ్మవారిని దర్శించుకుని అక్కడనుండి రాజమండ్రి రోడ్ లోని పరిణయ ఫంక్షన్ హాల్ కి చేరుకున్నారు. అక్కడ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వారందరితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీమంత్రి యనమల రామకృష్ణుడు, వరుపుల సత్య ప్రభ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్,జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, జిల్లా డిసిసిబి బ్యాంక్ చైర్మన్ తుమ్మల బాబు, రాష్ట్ర వ్యవసాయ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పిఠాపురం జగ్గంపేట, జనసేన ఇన్చార్జిలు ఎం శ్రీనివాస్, తదితరులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీకి ప్రమాణ స్వీకారం చేసిన నూతన పాలకవర్గం ఈ ప్రాంత రైతులకు అన్ని విధాల సహకరిస్తూ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను మరింత బలోపేతం చేసి జగ్గంపేట మార్కెట్ కమిటీ ని అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి జగ్గంపేట నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఈవ్ టీజింగ్, యాంటీ ర్యాగింగ్ పై అవగాహన





**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 16:**
ఈవ్ టీజింగ్, యాంటీ ర్యాగింగ్ పై సోమవారం జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్, ఎస్ఐ టి.రఘునాధరావు అవగాహన సదస్సు నిర్వహించారు. శక్తి యాప్, మహిళా రక్షణ, ఈవ్ టీజింగ్, యాంటీ ర్యాగింగ్, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ వంటి విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థిని విద్యార్థుల మదర్స్, సోదరీమణులు మరియు మీకు తెలిసిన అందరు మహిళల చేత శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు వద్దు, ఎవరైనా ఈవ్ టీజింగ్ కు, లైంగిక వేధింపులకు, ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. స్కూల్ నుండి ఇంటికి, ఇంటి నుండి స్కూలుకి వచ్చేటప్పుడు వెళ్లేటప్పుడు రోడ్డు ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భద్రత, రక్షణ పట్ల ఏ సమస్య ఉన్న వెంటనే మీ సీఐ 9440796529, ఎస్ఐ 9440796569 నెంబర్లను సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం టీవీఎస్ రంగారావు, ఐసి హెచ్ఎం బేగం, బివిఎస్ఎన్ మూర్తి, వి నరసింహమూర్తి, పిడి జి.నాగమణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలసీల్లో పవన్ కేది చోటు

- చంద్రబాబు ఏడాది పాలనంతా మోసం.దగా
- సూపర్ సిక్స్ కొట్టకుండానే పథకాలన్నీ అమలు చేసేసారట
- బాబు, లోకేష్ ల విడ్డూర మాటలు
- ప్రభుత్వ పాలసీల్లో పవన్ కేది చోటు
- జగన్ అంటే నమ్మకం.బాబు అంటే మోసం. పుస్తకావిష్కరణ లో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 16** :కూటమి ప్రభుత్వం ఏర్పడి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఏడాది పాలనలో రాష్ట్రంలో ఐదు కోట్ల ప్రజలకు వెన్నుపోటు, మోసం.. దగా కుట్ర రాజకీయాలే చేశారని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ విమర్శించారు. "జగన్ అంటే నమ్మకం, బాబు అంటే మోసం" అనే 200 పేజీల పుస్తకాన్ని ఆసీలమెట్ట కార్యాలయంలో సోమవారం ఉదయం దక్షిణ వైసిపి శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసు పల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఏడాదిలోనే చంద్రబాబు చేసిన కుట్ర రాజకీ యాలు 200 పేజీలు వస్తే, ఐదేళ్లలో 1000 పేజీలు దాటేస్తాయేమోనని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ కొట్టకుండానే పథకాలన్నీ అమలు చేసేసామని చంద్రబాబు లోకేష్ నిసిగ్గుగా చెప్పు కోవడం హాస్యస్పదమన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ కు ప్రభుత్వ పాలసీల్లో ప్రమేయం లేకుండానే అమలు చేస్తుం డడం పట్ల ఇప్పటికే జన సేన నాయకు లకు పాపం మింగుట పడటం లేదన్నారు. ఇప్పటి వరకు చంద్రబాబుతో కలిసి వెళ్లే పార్టీలన్నీ భూస్థాపితం అయిపోయాయని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఏవి అమలు చేయ కుండా ఏడాది పండుగలు జరుపుకోవడం విడ్డూరమన్నారు. చంద్రబాబుకు మేనిఫెస్టో అంటే చెత్తబుట్ట అని మాత్రమే తెలుసు అన్నారు. మేనిఫెస్టోను భగవద్గీతగా ఖురాన్ గా బైబిల్ గా భావించి ఇచ్చిన హామీలు 99% అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు. రాష్ట్రంలో పసికందు లపై అత్యాచారాలు, దోపిడీలు దుర్మార్గాలు పెచ్చు మీరుతున్నాయన్నారు. అయినా కూడా లోకేష్ బాబు ప్రశ్నించే ప్రతిపక్షంపై, సోషల్ మీడియాలో నిలదీస్తున్న వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై 800 మందిని అక్రమంగా అరెస్టు చేయించి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని మాత్రమే కొనసాగిస్తున్నాడని విమర్శించారు. విద్యా ప్రదాతగా, ప్రాణదాతగా, నాడు వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన వాటిని రెట్టింపు చేసి జగనన్న పేదలకు కార్పొరేట్ విద్యా వైద్యం అందిస్తే వాటిని రాష్ట్రంలో పూర్తిగా సర్వనాశనం చేస్తున్నారని వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజ మెత్తారు. ఇప్పటికే పారిశ్రామిక రంగం తో పాటు అన్ని రంగాలు కూడా చతకలపడిపోయాయ న్నారు. కరోనాలో కూడా దేశంలో నెంబర్ వన్ గా జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రదేశ్లో 8.9 గా ఉన్న జీడీపీ రేటును చంద్రబాబు కేవలం ఏడాది పాలనలో దేశంలోనే చివరి రాష్ట్రంగా జీడీపీ శాతం 3.9 కి పడిపోయిందని వాసుపల్లి తెలిపారు. విశాఖలో జరుగుతున్న గ్లోబల్ లెవెల్ యోగ డే వేడుకలకు డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి ఎక్కడ కూడా ప్రమేయం లేకుండా కేవలం పోస్టర్ మాదిరి వాడుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలకు మంచి పరిపాలన అందించేలా తీరు మార్చుకోవాలన్నారు. ఎప్పుడు ఎలక్షన్ లు జరిగిన వచ్చేది వైఎస్సార్సీపీ ప్రభుత్వమేనని వాసుపల్లి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నా జానకిరామ్, బిపిన్ జైన్, వైయస్సార్సీపి వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్, 31వ వార్డ్ కార్పొరేటర్ బిపిన్ జైన్,వైస్సార్సీపీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మరియు 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, సౌత్ %ంఽ% సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్,29 వ వార్డ్ ప్రెసిడెంట్ పీతల వాసు, 30 వ వార్డ్ ప్రెసిడెంట్ దశమతులు మాణిక్యాలరావు,సౌత్ %=×% ప్రెసిడెంట్ 31వ వార్డ్ ప్రెసిడెంట్ దొడ్డి బాపు ఆనంద్, 32 వ వార్డ్ ప్రెసిడెంట్ రాజా రెడ్డి,33 వ వార్డ్ ప్రెసిడెంట్ ముత్తబత్తుల రమేష్,35వ వార్డ్ ప్రెసిడెంట్ అలుపన కనకరెడ్డి,39వ వార్డ్ ప్రెసిడెంట్ మరియు సౌత్ బూత్ కమిటీ ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్, 42 వ వార్డ్ ప్రెసిడెంట్ బేశెట్టి ప్రసాద్, ఎర్రినమ్మ గుడి చైర్మన్ లండ రమణ, నీలమ్మవేప చెట్టు గుడి మాజీ చైర్మన్ బోర విజయలక్ష్మి, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు లింగం శ్రీను ,బోర శ్రీనివాస రెడ్డి,అరుగుల రాజు,చంద్ర మౌళి, రామరాజు తదితరలు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాన్ని సందర్శించిన నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు

- పిల్లలకు బట్టలు - మహిళలకు చీరలు, గొడుగుల పంపిణీ



**గొలుగొండ, పెన్ పవర్ జూన్ 16**:కొయ్యూరు మండలం పరిధిలోని చుక్కపనుకు పీ.టి.జి (పార్ట్క్యులర్లీ వల్నరబుల్ ట్రైబ్స్) గిరిజన గ్రామాన్ని నర్సీపట్నం డీఎస్పీ పి. శ్రీనివాసరావు సందర్శించారు. ఈ గ్రామం అల్లూరి పార్క్ సమీపంలో ఉంది.
ఈ సందర్భనలో ఆయనతో పాటు నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ, కేడిపేట ఎస్ఐ వై. తారకేశ్వరరావు పాల్గొన్నారు. గ్రామంలో గిరిజనుల నివాస స్థితిగతులు, మౌలిక సదుపాయాల లభ్యత, తాగునీటి సమస్యలు, ఆరోగ్య సంబంధిత సమస్యలపై డీఎస్పీ స్థానికులతో చర్చించారు.
అనంతరం డీఎస్పీ శ్రీనివాసరావు పిల్లలకు బట్టలు, మహిళలకు చీరలు, అలాగే అవసరమైన గొడుగులు పంపిణీ చేశారు. గ్రామస్తులు పోలీసులు చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.
ఈ సందర్భన ద్వారా గిరిజన గ్రామాలపై పోలీస్ శాఖకు మరింత అవగాహన కలగడం, అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలుపై స్థానికుల నుంచి స్పందన సేకరించడం ముఖ్య ఉద్దేశంగా కనిపించింది.

## కేజీహెచ్ కు 8 లక్షల రూపాయల ఆపరేషన్ థియేటర్ పరికరాలను విరాళంగా

- న్యూరోసర్జరీకి పితామహుడిగా కీర్తి పొందిన సుంకర బాలపరమేశ్వరరావు జ్ఞాపకార్థం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 16** : కింగ్ జార్జ్ హాస్పిటల్ న్యూరోసర్జరీ విభాగానికి దివంగత సుంకర బాలపరమేశ్వరరావు కుమార్తె సుంకర ఆదిలక్ష్మి 8 లక్షల రూపాయల విలువైన ఆపరేషన్ థియేటర్ పరికరాలను విరాళంగా అందించారు. న్యూరోసర్జరీకి పితామహుడిగా కీర్తి పొందిన సుంకర బాలపరమేశ్వరరావు జ్ఞాపకార్థం ఈ విరాళం ఇవ్వబడింది. ఈ సందర్భంగాకింగ్ జార్జ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి మాట్లాడుతూ, ఈ ఉదారమైన విరాళం పట్ల తమకు ఎంతో సంతోషంగా ఉందని, ఇది న్యూరోసర్జరీ విభాగానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ విరాళం ద్వారా రోగులకు మరింత మెరుగైన సేవలు అందించ డానికి వీలవుతుందని కింగ్ జార్జ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలోకింగ్ జార్జ్ హాస్పిటల్ న్యూరో సర్జరీ విభాగం ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి డాక్టర్ ఎం.ప్రేమ్‌జిత్ రే, న్యూరోసర్జరీ ప్రొఫెసర్ డాక్టర్.బి.హయగ్రీవరావు, న్యూరోసర్జరీ విభాగా నికి చెందిన ఇతర వైద్యులు, డిప్యూటీ సి.ఎస్. ఆర్.ఎం.ఓ. డాక్టర్.జి.మెహర్ కుమార్ మరియు అనస్థీషియా ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి డాక్టర్.వి. రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఒరవడికతో విద్యార్థులకు భారం తగ్గించే రీతిలో విద్యా

- విద్యావ్యవస్థలో పెను మార్పులకు కూటమి సర్కార్ శ్రీకారం
- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భిమిలి, పెన్ పవర్, జూన్ 16** :విద్యాతోనే సర్వతోముఖాభి వృద్ధి సాధ్యమని అందుకే రాష్ట్రంలో కూటమి సర్కార్ విద్యా వ్యవస్థలో నూతన మార్పులకు శ్రీకారం చుడు తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు 2025-26 విద్యా సంవత్స రానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న విద్యా కిట్లను గంటా నూకరాజు చేతులమీదుగా పంపిణీ చేసారు. భీమిలి జోన్ 3వ డివిజన్ రెల్లివీధి కొండపేట ప్రాధమిక పాఠశాలలో విద్యాకిట్ల పంపిణీ కార్యక్రమానికి గంటా నూకరాజు ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రం లో కూటమి సర్కార్ ఏర్పాటయి విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు తీసుకున్న తర్వాత ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టారని అన్నారు. నూతన ఒరవడికతో విద్యార్థులకు భారం తగ్గించే రీతిలో విద్యా కిట్లను తయారు చేయడం అయిందని అన్నారు.. నాణ్యమైన స్కూల్ బ్యాగ్స్, బెల్టులు కూడా త్వరలో పంపిణీ చేస్తారని అన్నారు. స్కూల్లో మధ్యాహ్నం భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు సన్న బియ్యం అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. అదేవిదంగా ఎన్నికల హామీల్లో భాగంగా ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కొక్కరికి 15,000 రూపాయలు అందిస్తామని మాట ఇచ్చి వందకు వందశాతం నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం చంద్రబాబు సర్కార్ అని అన్నారు. ఈ పథకం తో తల్లుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ మెరుగుకోసం తాపత్రయ. పడితుందని, ఎన్నో పథకాలకు శ్రీకారం చుట్టారని ప్రతీ ఒక్కరూ వినియోగించు కోవాలని గంటా నూకరాజు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసారు
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకు లు మారోజు సంజీవకుమార్, కుప్పిల గురు మూర్తి, జలగడుగుల మురళి, కొక్కిరి అప్పన్న, నెక్కెళ్ళ వెంకటరావు, అప్పికొండ నర్సింగరావు, శంకర్ రెడ్డి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఐక్యంగా పోరాడుతున్న ఇపిఎస్ పెన్షన్ సంఘాలు



- కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం మోసానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త పోరాటానికి
- ఈపీఎస్ 95 పెన్షనర్స్ కి రూ. 9000 కనీస పెన్షన్ డిమాండ్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జూన్ 16** :ఈపీఎఫ్ పెన్షనర్ల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, మోసానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటానికి పెన్షన్ సంఘాలు నిర్ణయం ఈపీఎఫ్ పెన్షనర్ల మెరుగైన జీవనానికి, సమస్యలు పరిష్కరించా లని ఐక్యంగా పోరాడుతున్న వివిధ ఇపిఎస్ పెన్షన్ సంఘాలు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, మోసానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త పోరాటానికి ఏకమయ్యాయి.ఈ సంఘాల సమావేశాన్ని పుణేలోని మహ నగర పాలీక కార్మిక సంఘ భవన్‌లో కనగరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశం కనగరాజ్, ఎం.ధర్మజన్, ప్రకాశ్ యెండే, అతుల్ దిగే, భీమ్రావ్ డోంగ్రేల సంయుక్త అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వం అవలంబిస్తున్న విధానానికి వ్యతిరేకంగా సంయుక్త పోరాటం చేపట్టాలని ఈ సమా వేశంలో తీర్మానించారు. దేశం నలుమూలల నుండి 25 కంటే ఎక్కువ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యే సదస్సు డిసెంబరు నెలలో ఢిల్లీలో నిర్వహించాలని నిర్ణయించారు. తదుపరి రోజు పెన్షనర్లు ధర్నా నిర్వహించి క్రింది డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచనున్నారు.ఈపీఎస్ 95 కనీస పెన్షన్ రూ. 9000/-లు ఇవ్వాలి.ధరల పెరుగుదలకు అనుగుణంగా డిఎ ఇవ్వాలి
అర్హులైన అందరికీ హయ్యర్ ఆప్షన్ పెన్షన్ ఇవ్వాలి, ఉచిత వైద్య చికిత్స అందించాలి
రైల్వే ప్రయాణ రాయితీలు పునరుద్దరించాలి
నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు అందించాలి,ఇపిఎస్ పెన్షనర్లకు అంత్యక్రియల ఖర్చులుగా 25వేలు చెల్లించాలి. మరణానంత రం మిగిలిన పెన్షన్ నిధులను కుటుంబానికి తిరిగి ఇవ్వాలి,ఈపీఎస్ నిధుల పెట్టుబడులకు వందకి వంద శాతం ప్రభుత్వం ప్రత్యక్ష హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు. ప్రతి ప్రాంతీయ పీఎఫ్ కార్యాలయంలో తగినంత మంది ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేశారు.ఢిల్లీ సమావేశానికి ముందు దేశవ్యా ప్తంగా సంయుక్త ఉద్యమాలు నిర్వహించ నున్నట్టు ప్రకటించారు.జూలై 9న దేశవ్యాప్తంగా కార్మికులు ట్రేడ్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ టి యు జె ఎ సిఆధ్వర్యంలో చేపట్టే సమ్మె కార్యక్రమాల్లో పెన్షనర్లు భాగస్వామ్యం కావాలని పిలుపు ఇచ్చారు.ఈ సమ్మె మోడీ ప్రభుత్వం అమలు చేయబోతున్న నాలుగు శ్రామిక కోడ్లకు వ్యతిరేకంగా మరియు ఈపీఎస్ 95 పెన్షనర్స్ కి రూ. 9000 కనీస పెన్షన్ డిమాండ్‌ను ముందుంచింది.అక్టోబర్ నెలలో ప్రతి రాష్ట్ర రాజ్ భవన్ ఎదుట పెన్షనర్లు ధర్నా నిర్వహించనున్నారని తెలిపారు.ప్రాంతీయ, రాష్ట్రస్థాయి సమావేశాలు నిర్వహించి ఉద్యమా న్ని బలోపేతం చేయాలనినిశ్చయించారు.
సోషల్ మీడియా లో తప్పుడు వార్తలను వ్యాపింపజేస్తున్న వారి పట్ల అప్రమత్తగా ఉండాలని, అలాంటి మోసగాళ్లపై కఠిన/ న్యాయ పరమైన చర్యలు చెప్పడతామని కార్యకర్తలకు హామీ ఇచ్చారు.మహారాష్ట్ర అకాడా నుండి ప్రతినిధ్యం వహిస్తున్న పెన్షనర్ల సంఘాల నాయకుడు దేవ్రావ్ పాటిల్‌కు "సన్మాన్ పత్ర"ను ప్రకాశ్ యెండే అందజేశారు. దీనిని ఎం.ఆర్. జాధవ్ ఆయన తరఫున స్వీకరించారు.మహారాష్ట్ర, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి, గోవా రాష్ట్రాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.వారు డి మోహనన్, పుండలిక్ పాండే, ఎం జనార్దన్ రెడ్డి, గుణశేఖరన్, దురైసామి, కె. సత్తిరాజు, ప్రదీప్ కుమార్ సర్కార్, కెఎం కుమారమంగళం, గోపాల్ పాటిల్, అనంత్ కులకర్ణి, జోస్ అట్టాపురం, సి ప్రభాకరణన్, సర్జేరావ్ దహిఫాలే, ఎస్ పరమశివం, డి బి జోషి, ఎం ఆర్ జాధవ్, రమేశ్ శెట్టియే, పి నారాయణ రెడ్డి, ఎన్ బీ చారి, సుభాష్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

## 35 వ వార్డుకు చెందిన పలువురు వైసిపి నాయకులు జనసేనపార్టీ లో చేరిక



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 16** :విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు జనసేన పార్టీ నగర అధ్యక్షులు అయిన లివంశీ కృష్ణ శ్రీనివాస్ సమక్షంలో 35 వార్డ్ జనసేన పార్టీ అధ్యక్షులు లెంక త్రినాథ్ ఆధ్వర్యంలో 35 వార్డుకు చెందిన ఎక్స్ కాంగ్రెస్ మహిళా వార్డ్ ప్రసిడెంట్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకురా లు, కాండ్రేగుల రూప, అలాగే 35వ వార్డ్ కు చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రామభూక్త సంతోషిని, కాండ్రేగుల లక్ష్మి, ఆకుల జయ, తరలడా శివ మొదలగువారు శివాజిపా లెంలో గల జనసేన క్యాంపు కార్యాలయం నందు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు,
ఈ కార్యక్రమం లో 35 వ వార్డ్ జనసేన నాయ కులు సతీష్, గాజుల శ్రీను, బెహరా అశోక్, బొందల శ్రీను పాల్గొన్నారు

## జనసేన పార్టీలో చేరిన 25 వైసిపి కుటుంబాలు...



**నాతవరం,పెన్ పవర్ (జూన్ 16)**: మండలంలో గల చెర్లోపాలెం గ్రామం నుండి జనసేన పార్టీ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ, మాకిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని చెర్లోపాలెం గ్రామానికి చెందిన 25 వైసీపీ కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. వీరందరికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు,పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాబ్ ఆశయాలకు ఆకర్షితులై జనసేన పార్టీలో చేరుతున్నారన్నారు.పార్టీలో చేరిన వారు పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా క్రమశిక్షణతో నడుచుకొని పార్టీ బలోపేతమై లక్ష్యంగా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యల ను శ్రద్ధగా విన్న




విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ పి. సౌమ్యలత

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం జూన్ 16** :విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్ర మాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ గారి ఆదేశాలతో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత జూన్ 16, సోమవారం నాడు నిర్వహించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి అదనపు ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యల ను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారుల తో ఫోనులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమ స్యలను సంబంధిత అధికారులకు వివరించా రు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూ లంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారుల కు న్యాయం చేయాలని అధికారులను అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ఆదేశించారు.పబ్లిక్ గ్రీవియ న్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా అదనపు ఎస్పీ గారు 46 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 14, కుటుంబ కలహాలకు సంబంధించినవి 10, మోసాలకు పాల్పడినట్లు
ఒకటి, ఇతర అంశాలకు సంబంధించినవి 21 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలిం చాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను అదనపు ఎస్పీ ఆదేశిం చారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పం దించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యాదుదా రుల సమస్యలను పరిష్కరించేందుకు
చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను అదనపు ఎస్పీ పి.సౌ మ్యలత ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో డిసిఆర్బి సిఐ బి.సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లికి వందనం డబ్బులతో సంతలు కళ కళ- వ్యాపారుల్లో ఆనందం

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 16**: తల్లికి వందనం డబ్బులు విద్యార్థుల తల్లుల ఖాతాలోకి జమకవటంతో పలువురు గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం నుండి గిరిజనులకు సరిగ్గా డబ్బులు లేకపోవడంతో వ్యాపారాలు దెబ్బతిన్నాయి. తల్లికి వందనం డబ్బులు జమ కావటంతో గిరిజనులు విరివిగా సంతకు వచ్చి క్రయవిక్రయాలు చేస్తున్నారు. దీంతో వ్యాపారాలు బాగా సాగుతున్నాయి. రైతులు, వ్యాపారస్తులు ఈ విషయంలో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఆర్ వి నగర్ సంత కళకళలాడింది.



# కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై పుస్తకం ఆవిష్కరణ.

## సూపర్ సిక్స్ హామీలు అమలుచేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది కె.కె రాజు





**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జూన్ 16** :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై వైఎస్సార్‌సీపీ రూపొందించిన పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం ఈరోజు అక్కయ్యపాలెం,షాదిఖాన కల్యాణ మండపంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగింది. కె.కె రాజు మాట్లాడుతూ..2014లో రాష్ట్ర విభజన సమయంలో జరిగిన ఎన్నికల్లో పరిపాలనలో అనుభవం ఉందని చంద్రబాబు నాయుడుకి ప్రజలు అవకాశం కల్పిస్తే ప్రజలను మోసం చేసి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరించి పరిపాలించడంలో విఫలం చెందితే నాడు ప్రతిపక్ష నేతగా వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి గ తెలుగుదేశం ప్రభుత్వంను ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయమని అనేక పోరాటా లు చేసిన నాటి ప్రభుత్వం స్పందించకపోవడం తో ప్రజలకు ధైర్యాన్ని నింపాలని వారికి భరోసా గా ఉండాలని రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో 3648 కిలో మీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి పాదయా త్రలో ప్రజలు దగ్గర నుండి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని అధ్యాయనం చేసి ఆసమస్య లను పరిష్కారించడానికి ఎలాంటి పదకాలు తీసుకువస్తే రాష్ట్రంలో పేదరికం నిర్మూలించగలు గుతాము అని నవరత్నాలు పథకాలు రూపొం దించారని..అధికారం చేపట్టిన తరువాత ఇచ్చిన మాటమీద నిలబడి చెప్పినదానికంటే మిన్నగా చెప్పిన సమయం కన్నా ముందుగా ప్రతి సంక్షేమ పథకం కూడా అమలు చేసారని అన్నారు.గత ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి, పార్టీలు ఒక కూటమిగా ఏర్పడి సూపర్ సిక్స్ పేరుతో అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలందరినీ నమ్మించి,మోసగించి, అధికారం లోకి వచ్చిందని ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా చంద్రబాబు నాయుడు ఏకపక్ష నిర్ణయాలతో రాష్ట్రానికి కష్టాలను తెచ్చే విధంగా ప్రతి అంశంలో వివక్ష చూపిస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ లను ప్రశ్నించే ప్రతి గొంతుకును నొక్కే ప్రయత్నం చేస్తూ తప్పుడు కేసులతో అరాచకాలతో ఈరోజు రాష్ట్రంలో శాంతిభద్రతలకు వికటం కలిగిస్తూ ఈ రాష్ట్రాన్ని పరిపాలించడంలో కూటమి ప్రభుత్వం నూటికి నూరు శాతం విఫలం చెందిందని మండిపడ్డారు..2019 నుండి 2024 వరకు జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆదర్శంగా నిలిస్తే.. చంద్రబాబు నాయుడు ఇప్పటికీ కూడా కళ్ళబొల్లి కబుర్లు చెబుతూ పరిపాలన చేయడం లో విఫలం చెంది నిస్సిగ్గుగా సూపర్ సిక్స్ హామీలన్నీ కూడా అమలు అయిపోయా యని వారికున్న ప్రచార మాధ్యమాలు ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు..

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి,వావిలపల్లి ప్రసాద్,బర్కత్ అలీ,కె.వి.యన్ శశికళ,సేనాపతి అప్పారావు,సీనియర్ నాయకులు రొంగలి జగన్నాధం,పెడాడ రమణికుమారి,రవి రాజు,బొగ్గు శ్రీను,మాజీ కార్పొరేటర్లు బాక్సర్ రాజు,పామోటి బాబ్జి,మువ్వల పోలారావు,దల్లి రామకృష్ణరెడ్డి,వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి,పైడి రమణ,దుప్పలపూడి శ్రీనివాసరావు,కె.వి బాబా,నీలి రవి,పి.సునీత, జిల్లా అధికార ప్రతినిధి మల్లీశ్వరి,జిల్లా కమిటీ నాయకులు,మాజీ డైరెక్టర్లు,నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అంటే నమ్మకం పుస్తకావిష్కరణ.

- ఏడాది పాలన కూటమి వైఫల్యాలను ఎండగట్టిన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



**అరకులోయ పెన్ పవర్ 16:** మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోకూటమి ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచురించిన 'జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం' పుస్తకాన్ని ,వైసీపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం సోమవారం ఆవిష్కరించారు.ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన చంద్రబాబు చేస్తున్న మోసాలు అరాచకాలను వివరిస్తూ పుస్తకాన్ని ఆవిష్కరించామని తెలిపారు.జగన్ ప్రభుత్వం కంటే రెండింతలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తల్లికి వందనం పేరుతో వంచన చేశారు.మేనిఫెస్టోను భగవద్గీతగా ఖురాన్ గా బైబిల్ గా భావించి ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్లో నిరుద్యోగ భృతి ఎక్కడ అని,మహిళలకు ఉచిత బస్సు ఎక్కడ అని,నెల నెల మహిళలకు ఇస్తామన్నా 1500 రూపాయలు ఎక్కడ అని, 50 సంవత్సరాలు దాటిన ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు పెన్షన్ ఎక్కడని నిలదీశారు.మొత్తంగా 147 హామీలు ఇచ్చి ఒకటి రెండు హామీలు నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం అష్ట కష్టాలు పడుతున్నారన్నారనీ, ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని,సరైన సమయంలో ప్రజలు కూటమి ప్రభుత్వానికి సమాధానం చెబుతారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు తమ పార్టీ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు రేగం చాణక్య.వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు.అరకు ఎస్టీ సెల్ అధ్యక్షుడు రేగబోయిన స్వామి . కిల్లో రాజా రమేష్. జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కె.అశోక్.మండలం పార్టీ అధ్యక్షుడు స్వాభీ రామ్మూర్తి. మహిళ విభాగం అధ్యక్షురాలు సమిడ వెంకట పూర్ణిమ. అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు కొర్రా సూర్యనారాయణ రావు.సర్పంచులు,ఎంపీటీసీలు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే జెపిఎల్ క్రికెట్ కప్పు విజేతగా పరవాడ క్రికెట్ టీం.







**పరవాడ (పెన్ పవర్ )జూన్ 16::** ఏపీయూడబ్ల్యూజే విశాఖ శాఖ విశాఖ పోర్టు స్టేడియంలో గత వారం రోజుల నుండి విద్యుత్ వెలుగుల్లో నిర్వహిస్తున్న జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ కప్పు విజేతగా పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్రికెట్ టీం విజయం సాధించింది. గాజువాక, పరవాడ క్రికెట్ టీం లు ఫైనల్ మ్యాచ్లో హోరాహోరీగా తలపడ్డాయి. ఫైనల్ మ్యాచ్లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన గాజువాక క్రికెట్ టీం నిర్ణీత పది ఓవర్లో 75 పరుగులు సాధించింది.76 పరుగుల విజయ లక్ష్యంతో మైదానంలోకి దిగిన పరవాడ క్రికెట్ టీం ఒక బాలు మిగులు ఉండగా లక్ష్యాన్ని చేదించింది. చివరి రెండు ఓవర్ లో 28 పరుగులు చేయవలసి ఉండగా పరవాడ క్రికెట్ కెప్టెన్ శ్రీను, రన్నర్ రాధా అద్భుత ప్రతిభ ప్రదర్శించి పరవాడ టీం కి మర్చిపోలేని విజయాన్ని అందించారు. ఫైనల్ మ్యాచ్లో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన శ్రీనుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఏపీయూడబ్ల్యూజే విశాఖ ప్రతినిధులు, క్రికెట్ నిర్వహణకు సహకరించిన స్పాన్సర్లు విజేతలకు బహుమతులను అందజేశారు. వ్యక్తిగత బహుమతులతో పాటు విన్నర్, రన్నర్ టీం లకు ట్రోఫీలు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఏపీయూడబ్ల్యూజే విశాఖ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రాము, రామచంద్రరావు, నిర్వాహకులు సుమన్ టీవీ చందు, రవి, భరత్, రాహుల్, పవన్, మధు, తో పాటు క్రికెట్ టీం స్పాన్సర్లు మాట్లాడారు. జర్నలిస్టులకు ఫ్లడ్ లైట్ల వెలుగులో క్రికెట్ పోటీలు నిర్వహించటం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇదే ప్రథమ అని పేర్కొన్నారు. ఇప్పుడు ఒత్తిడితో ఉండే జర్నలిస్టులు క్రికెట్ పోటీల్లో పాల్గొనడం శుభపరిణామం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్ల నిర్వహిస్తామని పేర్కొన్నారు. గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తం విశాఖ అల్లూరి సీతారామరాజు అనకాపల్లి జిల్లాలకు చెందిన మొత్తం 10 క్రికెట్ టీం లు పాల్గొన్నాయని తెలిపారు. జర్నలిస్టులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడం సంతోషకరమన్నారు.అనంతరం గెలుపొందిన విజేతలకు వ్యక్తిగత బహుమతులతో పాటు ట్రోఫీలు అందజేశారు.

# చదువుతోనే పేదరికన్ని జయించగలం

- చదువులో ప్రతిభ కనబరుస్తున్న బి. నళినికి లాప్ టాప్ అందజేసిన శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్
- సహకారం అందించిన నాయకులు అశోక్ చక్రవర్తి



**పాయకరావుపేట, జూన్ 17 :** మండలంలోని అరట్లకోట గ్రామానికి చెందిన బొడ్డపాటి నళిని దువ్వాడ విజ్ఞాన్ కాలేజీలో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం (ఇసిఇ) చదువుతోంది. చదువులో ప్రతిభ కనబరుస్తూ అధ్యాపకులు, సహచర విద్యార్థుల మన్ననలు పొందుతోంది. ఈ విషయం తెకుసుకున్న పాల్మెన్ పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మత్స్యకార నాయకులు మైలపల్లి అశోక చక్రవర్తి తన సొంత నిధులు15 వేలు రూపాయలు అందజేయగా, శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు (ఎన్ ఎస్ ఆర్) తమ స్ఫూర్తి ఫౌండేషన్ సహాయ నిధి నుంచి 15 వేలు రూపాయలు జమచేసి మొత్తం 30 వేలు రూపాయలు ఖరీదు గల లాప్ టాప్ ను ఆదివారం పాయకరావుపేటలో అందజేశారు. విద్యాభ్యాసంలో మరింతగా రాణించి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని నళినిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తనకు ఎంతో విలువైన లాప్ టాప్ ను అందజేసిన అశోక చక్రవర్తి, శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావుకు విద్యార్థిని నళిని కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు (ఎన్ ఎస్ ఆర్) సతీమణి నేమాల నాగమణి (బుజ్జి), వీరి ముద్దుల కుమార్తె స్ఫూర్తి నైనిత, నేమాల గంగాధర్ యాదవ్, ముత్తి మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు గిరిజన విద్యార్థులు మృతి

- చేపల వేట కు వెళ్లి మృత్యు ఒడిలోకి చేరిన వైనం..
- శోక సంద్రంలో కుటుంబ సభ్యులు, బొడ్డమాను గూడ గ్రామస్థులు..





**కురుపాం , పెన్ పవర్, జూన్ 16,**సరదాగా చేపల వేట కోసం వెళ్లి ఇద్దరి గిరిజన విద్యార్థులు మృతి చెందిన సంఘటన మండలంలో బొడ్డమానుగూడ గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది.స్థానికులు అందించిన వివరాల ప్రకారం లంకాజోడు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న బిడ్డిక సునంద (10),6వ తరగతి చదువుతున్న మండంగి జెస్సిక( 8) గ్రామ సమీపంలో ఉన్న ఇటుకలు తయారీ కోసం చేసిన గొయ్యిలో చేపల కోసం ఇద్దరు దిగి అపస్మారిక స్థితిలోకి వెళ్లిపోయారని వెంటనే మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించామని అప్పటికే మృతి చెందినట్లు వైద్య అధికారులు ధ్రువీకరించారని వేసవి సెలవులకు వచ్చి ఇంకా పాఠశాలకు వెళ్లలేదని మరో రెండు రోజుల్లో పాఠశాలకు తల్లితండ్రులు తీసుకెళ్తారనే సమయంలో ఇలా జరగడంతో కన్నీరు మున్నీరవుతున్నారని బాడీలు పోస్టుమార్టం నిమిత్తం భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారని గ్రామస్తులు తెలిపారు.

స్థానిక పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన.





- ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు ధృవీకరణతోనే రైతులకు మేలు జరుగుతుంది.
- మామిడి, జీడి, పసుపు,అల్లం పంటలకు సర్టిఫికేషన్
- జట్టు ట్రస్ట్ కార్య నిర్వహణాధికారి యస్. ప్రహరాజ్

**గుమ్మలక్ష్మీపురం జూన్ 16. పెన్ పవర్.** మండలంలోని ఆదితల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులు( ఎఫ్ పిఓ) 563 మంది మా తోట రైతులకు మామిడి, జీడి, పసుపు, అల్లం పంటలకు సర్టిఫికేషన్ పై పది రోజుల శిక్షణ కార్యక్రమం నేటితో ముగిసింది. చింతలపాడు గ్రామంలో ముగింపు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న.ఎస్. ప్రహరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.రైతు సాధికార సంస్థ సహ కారంతో, జట్టు సంస్థ పర్యవేక్షణలో , ఆధితల్లి ఎఫ్.పి.సి నిర్వహణలో అమెరికాకు చెందిన రైన్ ఫారెస్ట్ అలియన్స్ సంస్థ మామిడి, జీడి, పసుపు,మరియు అల్లం పంటలకు సర్టిఫికేషన్ చేయడం జరుగుతుందని.పార్వతిపురం మన్యం జిల్లాలో గుమ్మలక్షిపురం మండలంలో 27 గ్రామాలకు చెందిన రైతులకు ధ్రువీకరణ చేయడం నిజంగా అభినందించదగ్గ విషయమని అన్నారు.అలాగే రైతులు పండించే పంటలు ప్రైవేటు వర్తకులు, దళారుల నుండి నష్టపోవడం జరుగుతుందని. ఇలా కాకుండా ఆర్థికంగా ఎదగడానికి, ఇతర రాష్ట్రాలలో, ఇతర దేశాలలో మార్కెటింగ్ చేయడానికి ఈ సర్టిఫికేషన్ ఒక దిక్సూచిలా రైతులకు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.రైతులు ఏ విధమైన రసాయనిక ఎరువులు-పురుగుమందులు వాడకుండా సహజ వనరులను ఉపయోగించుకొని పంటలు పండించాలి. రైతులు పండించే పంటలకు బార్ కోడ్ సిస్టం ఇవ్వడం జరుగుతుందని, ఫలితంగా ప్రొడక్ట్ ఎక్కడి నుండి ఎటువంటి సుస్థిర వ్యవసాయ విధానాలతో పంపిచారో సులువుగా తెలుసుకోవచ్చని , అందువల్ల వినియోగదారులు సురక్షిత ఆహారం కొనుక్కునే అవకాశం ఉంటుందని ఎస్ ప్రహరాజ్ రైతులకు తెలియజేశారు.

రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని.పండ్ల తోటలలో పసుపు ,అల్లం మొదలగు పంటలు ఎక్కువగా వేసుకుని మార్కెట్ చేయడానికి అందరూ సంసిద్ధంగా ఉండాలని ఆయన సూచించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో కో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.నూకం నాయుడు, ఆది తల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈవో పేకాపు. మురళి, డైరెక్టర్ ఎం. పువ్వుల ప్రసాదు, ఆర్.వై.ఎస్.ఎస్ మండల ఇన్చార్జి ఎం. సీతారాం, మాస్టర్ ట్రైనర్ జి.నిర్మల, ఇన్ టెర్న్(. ఆర్.వై.ఎస్.ఎస్ ) ప్రతినిధి నీరజ పటేల్ శిక్షణను పర్యవేక్షించారు. మాస్టర్ ట్రైనర్స్ గోల్లు మురలీ మోహన్, జి. గోవింద్,యం. గౌరీ శంకర్,వీ. సన్యాసి రావు, జి ప్రశాంత్, జీవ కొ ఆర్డినేటర్ జి. ప్రభోదు, రైతులు నిమ్మక. లక్ష్మి, జీలకర్ర సింగు,దస్సన్న, పేకాపు రామారావు,జట్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీ వరాహలక్ష్మినృసింహస్వామివారి గరుడ సేవ

**సింహాచలం, పెన్ పవర్, జూన్ 16 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి



ప్రసాదాలను అందజేశారు.



# వైసిపి పార్టీ ఆఫీస్ పీఆర్వో దివాకర్నీ పరామర్శించిన కేకే రాజు



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జూన్ 16 :**గత రెండు నెలలు గా లివర్ మరియు జాండిస్ సమస్య తో బాధ పడుతున్న వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ పీఆర్వో దివాకర్ ని సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గం సమ న్వయకర్త కేకే రాజు పరామర్శించి తక్షణ వైద్య ఖర్చు ల నిమిత్తం 20,000 ల రూపాయ లు అందజేసి కుటుంబ సభ్యులు కు ధైర్యం చె ప్పారు. కేకే రాజు తో పాటు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ రావు, జిల్లా మహిళ అధ్యక్షురాలు, పేడాడ రమణికుమారి, కార్పొరే టర్ సాడి పద్మా రెడ్డి, వైసార్సీపీ సీనియర్ నాయకులు సేనాపతి అప్పారావు, పైడిరమా ణ,నీలిరవి, హరీ పట్నాయక్,నాని బాబు, తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ జగన్ టూర్...ఏం జరగబోతోంది ?



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ వారం రోజుల వ్యవధిలోనే మరోసారి పర్యటనకు వస్తున్నారు. ఆయన ఈ నెల 11న ప్రకాశం జిల్లా పొదిలిలో పర్యటించారు. అయితే ఆ టూర్ లో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. మహిళలు, పోలీసుల మీద రాళ్ళు రువ్వారని వైసీపీ నేతల మీద కేసులు పెట్టారు. ఇక దాని మీద సీఎం చంద్రబాబు అయితే జగన్ మీద ఒక స్థాయిలో ఫైర్ అయ్యారు. జగన్ పర్యటనలకు అనుమతి ఇస్తూంటే అలజడులకు వైసీపీ సిద్ధమవుతోందని మండిపడ్డారు. ఈ విషయం ఇలా ఉండగానే జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ళ పర్యటనకు వస్తున్నారు. పోలీసుల వేధింపుల వల్ల వైసీపీ నాయకుడు నాగ మల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ సిద్ధమయ్యారు. అయితే ఈసారి జగన్ పర్యటనకు పోలీసులు ఆంక్షలు బాగా పెట్టారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. జగన్ పర్యటనలో ఎన్ని వాహనాలు ఉంటాయి, ఎంత మంది జనాలు పాల్గొంటారు అన్న దాని మీద పోలీసులు వాకబు కోసం వైసీపీ నేతలకు నోటీసులు జారీ చేశారు.జగన్ టూర్ లో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని అనుమానం ఉంటే ఆ పర్యటనను ఏ సమయంలోనైనా రద్దు చేయగలమని పోలీసులు ఆ నోటీసులో పేర్కొన్నారు. అంతే కాదు జగన్ పర్యటన షెడ్యూల్ ను ఏ పరిస్థితుల్లో అయినా సవరించే అవకాశం అధికారం తమకు ఉందని పోలీసులు పేర్కొన్నట్లుగా వైసీపీ నేతలు చెబుతున్నారు.దీని మీద వైసీపీ నేతలు ఫైర్ అవుతున్నారు. తమ నాయకుడి పర్యటనలకు వస్తున్న ఆదరణ చూసి ఈ విధంగా షరతులు పెడుతున్నారు అని అంటున్నారు. ఇక గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు అంబటి రాంబాబు అయితే చంద్రబాబు ప్రభుత్వం మీద ఫైర్ అయ్యారు.పోలీసుల ద్వారా జగన్ పర్యటనలను అడ్డుకోవాలని చూస్తున్నారు అని ఆయన విమర్శించారు. తమ పార్టీ నేత చనిపోతే ఆ కుటుంబాన్ని పరామర్శించవద్దా అని ఆయన ప్రశ్నించారు. జగన్ పర్యటనలో హింస సృష్టించేందుకు టీడీపీ వారు చూస్తున్నారు అని ఆయన ఆరోపించారు. జనాలను వారే పెట్టించి కోడి గుడ్లు జగన్ మీద వేయిస్తారు అని సంచలన ఆరోపణలు చేశారు.ఈ తరహా బెదిరింపులకు తాము భయపడేది లేదని ఆయన స్పష్టం చేస్తున్నారు. తమ అధినేత పర్యటన విజయవంతం చేస్తామని అంటున్నారు. అయితే జగన్ పొదిలి టూర్ లో చోటు చేసుకున్న ఘర్షణలు పెద్ద ఎత్తున చర్చకు ఆస్కారం ఇచ్చాయి. ఎవరు ఎవరిని రెచ్చగొట్టారో తెలియదు కానీ ఘర్షణ అయితే జరిగింది. మరి ఇపుడు కూడా అలాంటి సన్నివేశాలు రిపీట్ అవుతాయా లేక అవకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారా అన్న డిస్కషన్ సాగుతోంది. మరో వైపు చూస్తే జనాల ముసుగులో టీడీపీ వారే అలజడులు సృష్టిస్తారు అని వైసీపీ నేతలు అనుమానిస్తున్నారు. తమ పార్టీకి ప్రజాస్వామ్యంగా ఉన్న హక్కులను వాడుకుంటూ పర్యటనలు చేసుకోకూడదా అని ప్రశ్నిస్తున్నారు. జగన్ పర్యటనలకు ఆటంకాలు సృష్టిస్తూ అసలు ఆయన బయటకు రాకుండా చూసేందుకే ఇలాంటివి చేస్తున్నారని షరతులు పెడుతున్నారని మండిపడుతున్నారు. ఇవన్నీ సరే కానీ ఈ నెల 18న జగన్ రెంటపాళ్ళ పర్యటన ఎలా సాగుతుంది అన్నదే ఇపుడు అందరిలో ఆసక్తిగా మారింది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# ఇదే అసలు రహస్యం... ఇరాన్ పై సడన్ గా యుద్ధం ఎందుకో తెలుసా?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఓవైపు అమెరికాతో ఇరాన్ కు అణు చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు ఆదివారం (జూన్ 15)న ఆరో విడత చర్చలు జరగాల్సి ఉంది. ఈ సమయంలో ఈ చర్చలపై ఒక క్లారిటీ రావొచ్చనే ప్రచారమూ జరుగుతోంది. ఈ సమయంలో గురువారం రాత్రి (జూన్ 12)న ఇరాన్ లోని అణుస్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ సైన్యం ఒక్కసారిగా విరుచుకుపడింది. ఇరాన్ పై క్షిపణుల వర్షం కురిపించింది.

ఈ క్రమంలో టెహ్రాన్ లోని ఇరాన్ న్యూక్లియర్ వెపన్స్ ప్రాజెక్ట్ పైనా ఇరాన్ కు చెందిన మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ హెడ్ క్వార్టర్స్ పైనా మిస్సైళ్లతో విరుచుకుపడింది. అయితే.. ఓ వైపు అమెరికాతో ఇదే అణ్వాయుధాలపై చర్చలు జరుగుతున్న వేళ.. ఇజ్రాయెల్ సడన్ గా ఈ రేంజ్ లో ఎందుకు ఇరాన్ పై విరుచుకుపడింది? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. అయితే.. తాజాగా దానికి సమాధానం వచ్చేసింది.అవును... అమెరికాతో అణు చర్చలు జరుగుతున్న వేళ ఇరాన్ పై ఇజ్రాయెల్ విరుచుకుపడటానికి గల కారణం తెలిసింది. అందుకు గల కారణం.. ఇరాన్ న్యూక్లియర్ బాంబులకు సంబంధించిన డిజైన్ ప్రాసెస్ కు సంబంధించి అత్యంత కీలక ప్రయోగం చేసిందనే గోల్డెన్ ఇన్ఫర్మేషన్.. టెల్ అవీవ్ కు అందిందంట. దీంతో.. టెహ్రాన్ తలచుకుంటే కొన్ని వారాల్లోనే అణుబాంబులను రూపొందించగలదని ఇజ్రాయెల్ ఓ నిర్ధారణకు వచ్చిందంట.ఇదే సమయంలో... ఆయుధ శ్రేణి యురేనియం నుంచి ఓ పేలుడు పరికరాన్ని తయారుచేసేందుకు పలు వర్కింగ్ గ్రూప్ లను ఇరాన్ ఏర్పాటుచేసిందని సమాచారం అందిందంట! దీంతో.. ఇక ఏమాత్రం ఆలస్యం చేసినా తమ అస్తిత్వానికి ముప్పు వాటిల్లుతుందని గ్రహించిన ఇజ్రాయెల్... మరో ఆలోచన లేకుండా ఇరాన్ లోని అణు స్థావరాలే లక్ష్యంగా విరుచుకుపడిందని "టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్" కథనంలో పేర్కొంది.దీనికి తోడు పౌర అవసరాలకు మించి యురేనియంను ఇరాన్ శుద్ధి చేస్తూనే ఉందట. ఇదే సమయంలో.. అటామిక్ ఎనర్జీ సంస్థ గత నెలలో ఇచ్చిన నివేదిక ప్రకారం.. ప్రస్తుతం ఇరాన్ వద్ద ఉన్న యురేనియం మరింత శుద్ధి చేస్తే 9 అణుబాంబుల తయారీకి సరిపోతుందని పేర్కొంది. దీంతో.. ఇజ్రాయెల్ తన తొలిదాడిలోనే అనుభవజ్ఞులైన సుమారు ఆరుగురు ఇరాన్ అణు శాస్త్రవేత్తలను అంతం చేసింది.దీనికి అవసరమైన ఆయుధాలను ఇజ్రాయెల్ కోవర్టు బలగాలు ట్రక్కులు, కంటైనర్లు, సూట్ కేసుల్లో ఇరాన్ లోకి చేర్చారట. అనంతరం.. వీటిని ఇజ్రాయెల్ గూఢచార వ్యవస్థ మొస్సాద్ ఏజెంట్లు సమీకరించి.. అవసరమైన బలగాలకు చేర్చాయి. దీంతో.. గురువరం అర్ధరాత్రి దాటిన తర్వాత ఇజ్రాయెల్ శ్రేణులు ఇరాన్ పై దాడులు చేశాయి. ఇవి ప్రధానంగా ఇరాన్ అణుశాస్త్రవేత్తలు, ఇరాన్ టాప్ మిలటరీ జనరల్ ను లక్ష్యంగా చేసుకున్నాయి.వాస్తవానికి ఎలాంటి యుద్ధ సంకేతాలు వీరికి వచ్చినా వీరంతా.. దాడులను తట్టుకునే షెల్టర్స్ లోనే నివాసం ఉండేవారు. అయితే.. ఓ పక్క అమెరికాతో తమకు అణు చర్చలు జరుగుతున్నందు వల్ల ఇజ్రాయెల్ దాడులు చేసే అవకాశం లేదని వీరంతా భావించారంట. దీంతో... వీరంతా ప్రైవేట్ హౌసెస్ లో బస చేశారు. ఆ విషయం తెలుసుకున్న ఇజ్రాయెల్.. వారు నివాసమున్న అపార్ట్ మెంట్ లోని ఫ్లాట్ పై నేరుగా దాడి చేశాయి.

# ఏఐ సాయంతో అంధులకు చూపు ఇచ్చిన యూపీ యువకుడు.. ప్రపంచం ఫిదా!

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ విస్తృతంగా విస్తరిస్తోంది. వైద్యశాఖ నుంచి విద్యారంగం వరకు ఎన్నో సేవలలో ఏఐ కీలకపాత్ర పోషిస్తోంది. అయితే ఉత్తరప్రదేశ్‌కు చెందిన మునీర్ ఖాన్ అనే యువకుడు ఏఐ సాయంతో మానవ సేవలో ఓ గొప్ప చరిత్ర సృష్టించాడు.

**'విజన్ ప్రో' స్మార్ట్ గ్లాసెస్ ఆవిష్కరణ**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లఖింపుర్ ఖేరీ అనే చిన్న గ్రామానికి చెందిన మునీర్ ఖాన్, ఏఐ టెక్నాలజీని పూర్తిగా నేర్చుకుని, అంధుల కోసం ప్రత్యేకంగా 'విజన్ ప్రో' అనే స్మార్ట్ గ్లాసెస్‌ను అభివృద్ధి చేశాడు. ఈ గ్లాసెస్ సాయంతో అంధులు కేవలం పరిసరాలను మాత్రమే గుర్తించగలరు కాకుండా, పుస్తకాల్లో ఉన్న సమాచారం కూడా టెక్స్ట్ టు స్పీచ్ సాంకేతికత ద్వారా వినగలుగుతున్నారు.

**ఆబ్జెక్ట్ రికగ్నిషన్ టెక్నాలజీతో నూతన ఆశలు**

ఈ గ్లాసెస్‌లో ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన ఆబ్జెక్ట్ రికగ్నిషన్ టెక్నాలజీ అమర్చారు. ఇది ముందు ఉన్న వస్తువులను గుర్తించి, దాని వివరాలను వినిపించగలదు. అంతేకాక ట్రాఫిక్ లైట్స్‌ను చదవడం, వాయిస్ కంట్రోల్‌తో పనులను నిర్వహించడం వంటి ఫీచర్లు ఈ గ్లాసెస్‌లో ఉన్నాయి. దాంతో అంధులు స్వేచ్ఛగా బయటకి వెళ్లి, రహదారి దాటి, పుస్తకాలు చదవడం వంటి పనులు సులభంగా చేయగలుగుతున్నారు.

**విద్యా నేపథ్యం – అంతర్జాతీయ గుర్తింపు**

ఈ ప్రాజెక్టుకు 'విజన్ ప్రో' అనే పేరుపెట్టిన మునీర్ ఖాన్, తన




విద్యాభ్యాసాన్ని నైనిటాల్‌లోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్‌లో పూర్తి చేశాడు. అనంతరం దేశంలోని వివిధ ఐఐటీల్లో ఏఐపై షార్ట్ టర్మ్ కోర్సులు చేశాడు. అలాగే అనేక వర్క్‌షాప్‌లకు హాజరై టెక్నాలజీలో దిట్టగా మారాడు.

ఆయన కృషికి గుర్తింపు లభించి న్యూయార్క్‌లోని ప్రముఖ సంస్థ 'హ్యూమానిటీ ఫౌండేషన్' నుంచి ప్రతిష్టాత్మక గ్లోబల్ అవార్డు వరించింది. మునీర్ చేసిన ఈ ఆవిష్కరణ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. "ఈ గ్లాసెస్ అంధుల జీవితాన్ని

పూర్తిగా మార్చివేస్తుంది. వారు ఇక పరాధీనులు కారు. స్వతంత్రంగా బతకగలుగుతారు" అని మునీర్ ఖాన్ గర్వంగా చెబుతున్నాడు.

మునీర్ ఖాన్ ఈ విజయంతో నిరూపించాడు ఏఐ సాంకేతికతను మంచి పనులకు ఉపయోగిస్తే, అది లక్షల మందికి వెలుగు నింపగలదని! ఇప్పుడు అందరూ అతడిపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

# భయంతో చావుల అంచుల వరకూ.. భారతీయ విద్యార్థుల కోసం కేంద్రం సంచలన నిర్ణయం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న భారతీయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడులతో టెహ్రాన్, ఇతర ప్రాంతాల్లో భయాందోళన వాతావరణం నెలకొంది. శబ్దాలు, పేలుళ్ల మధ్య కాలం గడుపుతూ తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఉన్నామని భారతీయులు చెబుతున్నారు.ప్రస్తుతం ఇరాన్‌లో సుమారు 10,000 మంది భారతీయులు ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది విద్యార్థులు, ఉపాధి కోసం వెళ్లిన కార్మికులు ఉన్నారు. అక్కడి పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ఈ భారతీయులను స్వదేశానికి తరలించే ప్రత్యేక ఆపరేషన్‌ను సిద్ధం చేస్తోంది. దీనికి సంబంధించి త్వరలో పేరును ఖరారు చేయనున్నారు. అయితే గగనతల ప్రయాణంపై పరిమితులు ఉన్న నేపథ్యంలో భూసరిహద్దుల మీదుగా తరలించే అవకాశాలు ఉన్నట్టు ఇరాన్ విదేశాంగ శాఖ తెలిపింది.ఇరాన్‌లో ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థి ఇంతిసాల్ మొహిదీన్ మాట్లాడుతూ "విమాన దాడుల శబ్దాలతో నిద్ర మానేశాం. రోజూ పేలుడు శబ్దాల మధ్య గడుపుతున్నాం. కాలేజీ బేస్‌మెంట్‌లో కాలం తీయాల్సి వస్తోంది. టెహ్రాన్‌లోని మా యూనివర్శిటీలో దాదాపు 350





మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు. మనం ఎప్పుడు స్వదేశానికి వెళ్లగలమో అనిపిస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ పరిస్థితిపై భారత విదేశాంగ శాఖద స్పందించింది. టెహ్రాన్‌లోని భారత ఎంబసీ నిరంతరం పరిస్థితిని గమనిస్తూ, అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపింది. ఇప్పటికే కొంతమంది విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించామని పేర్కొంది. మిగిలినవారి కోసం కూడా చర్యలు కొనసాగుతున్నాయని స్పష్టం చేసింది

.భారతీయులంతా సురక్షితంగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక యత్నాలు చేస్తుండటం కొంత భరోసానిస్తుండగా, అక్కడి భారతీయులు త్వరితగతిన తాము స్వదేశానికి చేరాలన్న ఆశతో ఎదురుచూస్తున్నారు.

# కేటీఆర్ అరెస్ట్ మీద స్పందించిన ఎమ్మెల్సీ కవిత!



**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై జరుగుతున్న ఏసీబీ విచారణపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఈ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రాజకీయ ప్రతీకార చర్యగా ఆమె అభివర్ణించారు. ప్రజల దృష్టిని ప్రధాన సమస్యల నుండి మరల్చడానికే ఇలాంటి విచారణలు ప్రారంభించారని ఆమె ఆరోపించారు.కవిత మాట్లాడుతూ.. "ప్రతి పార్టీకి లోపాలు ఉంటాయి. వాటిని అధినేతకు తెలియజెప్పడం సహజం. కానీ దాన్నే పెద్ద దోషంగా చిత్రీకరించడం తగదు. మా పార్టీలో లోపాలుంటే వాటిని సరిదిద్దుకునే శక్తి మాలో ఉంది. కానీ మాపై ఎవరు దాడి చేస్తే చూస్తూ ఊరుకోం. రాజకీయంగా ఎదురుదెబ్బ తీయడానికి కాంగ్రెస్ సర్కారు విచారణల పేరుతో వేధింపులు చేస్తోంది" అని వ్యాఖ్యానించారు.

**కేటీఆర్, బీఆర్ఎస్ పై కవిత మనసు మారిందా?**

కేసీఆర్ కు ఇటీవల అసంతృప్తి లేఖ రాసి బీఆర్ఎస్ లో కలకలం రేపింది కవిత. ఇందులో కేటీఆర్ తోపాటు కొంతమందిపై విమర్శలు చేసింది. బీఆర్ఎస్ లో దెయ్యాలు ఉన్నాయని ఆరోపించింది. ఇప్పుడు పాత పగలన్నీ మాని కేటీఆర్ కు మద్దతుగా మాట్లాడడంతో ఇక కవిత అసమ్మతి, అసంతృప్తి ముగిసినట్టేనని తెలుస్తోంది.

**కాంగ్రెస్ హామీలపై కవిత విమర్శలు**

ఇక కాంగ్రెస్ హామీలపై ఆమె తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు రైతులకు, మహిళలకు, వృద్ధులకు పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఒక్కటీ నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. "రైతు భరోసా పేరుతో ఇప్పటివరకు 60 శాతం రైతులకే మద్దతిచ్చారు. మిగిలిన 40 శాతం రైతులు ఎప్పుడు నిధులు పొందబోతున్నారో చెప్పాలి. మహిళలకు వాగ్దానం చేసిన రూ.2500 ఇవ్వలేదు. వృద్ధులకు పింఛన్లు పెంచలేదు. ఇలా అన్ని హామీలను విస్మరించి, మోసం చేసి ప్రజలను కంగారు పెడుతున్నారు" అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

**"ఎంత వేధింపులకు పాల్పడ్డా భయపడేది లేదు"**

కవిత తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. "మా పార్టీ అధినేత కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ పేరుతో విచారించారు. ఇప్పుడు కేటీఆర్‌ను ఏసీబీ విచారిస్తోంది. ఇది స్పష్టమైన రాజకీయ పగ. మా నాయకులను, కార్యకర్తలను ఇళ్ల నుంచి రాకుండా అడ్డుకోవడం దారుణం. తెలంగాణ భవన్ తాళం వేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. మేము ఈ దాడులను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నాం. ఎవరు ఎంత వేధింపులకు పాల్పడ్డా భయపడేది లేదు. మేము లోపాలను సరిదిద్దుకుంటాం. కానీ దాడులకు మాత్రం సమాధానం చెబుతాం" అని ఆమె స్పష్టం చేశారు.

ఈ పరిణామాలతో తెలంగాణ రాజకీయాల్లో ఉద్రిక్తత మళ్లీ పెరిగింది. బీఆర్ఎస్ – కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం మరింత తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఈ విచారణలు, రాజకీయ విమర్శలు ఎలాంటి మలుపులు తీసుకుంటాయో వేచి చూడాలి.

# టెల్ అవీవ్ కు కొత్త బలం... ఇజ్రాయెల్ టు ఇరాన్ వయా సిరియా!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇజ్రాయెల్ – ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియా బాంబుల మోతతో దద్దరిల్లిపోతోంది. ఎవరికి వారు ఏమాత్రం తగ్గకుండా దాడులకు తెగబడుతున్నారు. ఈ క్రమంలో ఏ లక్ష్యంతో అయితే యుద్ధం ప్రారంభించిందో.. ఇజ్రాయెల్ ఆ పని దాదాపు పూర్తి చేసిందని అంటున్నారు. ఇందులో భాగంగా.. ఇరాన్లోని అణు స్థావరాలతో పాటు అణు శాస్త్రవేత్తలను మట్టుబెట్టింది.ఈ సందర్భంగా స్పందించిన ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్).. ఇరాన్ వ్యాప్తంగా సుమారు 250 లక్ష్యాలపై దాడులు చేసినట్లు ప్రకటించింది. ఇదే సమయంలో.. వాషింగ్టన్ కు చెందిన ఓ మానవ హక్కుల సంస్థ స్పందిస్తు... ఇప్పటివరకూ జరిగిన దాడుల్లో 406 మంది ఇరాన్ పౌరులు మృతి చెందారని, 654 మందికిపైగా గాయాలపాలయ్యారని పేర్కొంది.ప్రధానంగా... ఇరాన్ ఆర్థిక మూలాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. చమురు, సహజ వాయు క్షేత్రాలపైనే గురిపెట్టింది. ఈ క్రమంలో.. ప్రపంచంలోనే అతి పెద్ద చమురు క్షేత్రమైన 'సౌత్ పార్స్' పైనా దాడి జరిగింది. ఈ నేపథ్యంలో.. ఇరాన్ కు మరింత కష్టాలు తెచ్చే ఓ బ్యాడ్ న్యూస్ తెరపైకి వచ్చింది. ఇజ్రాయెల్ కు బలం పెరుగుతోంది!అవును... ఇప్పటికే టెహ్రాన్ పై టెల్ అవీవ్ నిప్పుల వర్షం కురిపిస్తోన్న వేళ ఇరాన్ కు ఓ బ్యాడ్ న్యూస్ తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా.. ఇరాన్ దాడుల నుంచి ఇజ్రాయెల్ ను రక్షించేందుకు అమెరికా రంగంలోకి దిగింది. ఈ క్రమంలో.. ఇప్పటికే పశ్చిమాసియాలో మొహరించి ఉన్న అమెరికా యుద్ధ నౌకల నుంచి ఆ దేశ ఆయుధ రక్షణ వ్యవస్థలు చురుగ్గా పనిచేస్తూ.. ఇరాన్ క్షిపణులను పేల్చేస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా... యుఎస్ యుద్ధనౌకల్లో అర్లీ బర్క్-క్లాస్ డిస్ట్రాయర్లు.. ఇజ్రాయెల్ కు దగ్గరగా, మధ్యధరా సముద్రంలో మోహరించాయి. ఈ నౌకలు ఎస్ఎం-3 వంటి అధునాతన క్షిపణులను కలిగి ఉంటాయి. ఇవి సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణులు. వాస్తవానికి ఈ విషయాన్ని ఇరాన్ మొదట నుంచీ ఆరోపిస్తుంది. అయితే.. తాజాగా వాటికి సంబంధించిన సాక్ష్యాలు తెరపైకి వచ్చాయి!ఇలా డిఫెన్స్ విషయంలో ఇజ్రాయెల్ కు అమెరికా సహకరి స్తుండగా.. ఎఫెన్స్ విషయంలో సిరియా సహకరిస్తుందని అంటున్నారు. ఇందులో భాగంగా... ఇజ్రాయెల్ కు మద్దతుగా రంగంలోకి దిగిన సిరియా.. ఇరాన్ కు వ్యతిరేకంగా దాడులకు ప్లాన్ చేస్తోందట. దీంతో.. ఇప్పుడు ఇజ్రాయెల్ జెట్ ఫైటర్లు సిరియా మీదుగానే ఇరాన్ ను టార్గెట్ చేస్తున్నాయని చెబుతున్నారు.

# అలా చేస్తే దిగ్గజాలకు అన్యాయం జరిగినట్టే: పటౌడీ ట్రోఫీ పేరు మార్చడంపై గవాస్కర్ ఫైర్





**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య శుక్రవారం (జూన్ 20) లీడ్స్ వేదికగా ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. ఛాంపియన్ షిప్ 2025-27 సైకిల్ లో ఇరు జట్లకు ఇదే తొలి సిరీస్. ఒక్క రూట్ తప్పితే ఇరు జట్లలో దాదాపు మొత్తం యంగ్ ప్లేయర్లతోనే నిండిపోయింది. దీంతో ఈ సారి ఈ సిరీస్ కు కొత్త కల రానుంది. ఇండియా, ఇంగ్లండ్ మధ్య జరిగే ఈ ఐదు మ్యాచ్‌ల సిరీస్ ట్రోఫీకి పేరును కూడా మార్చనున్నారు. పటౌడీ ట్రోఫీ పేరు తొలగిస్తూ సచిన్ టెండూల్కర్%-%జేమ్స్ అండర్సన్ పేరు మీద నిర్వహించడం ఖారారైంది. దివంగత పటౌడీ పేరు మార్చడంపై భారత దిగ్గజ క్రికెటర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ పటౌడీ ట్రోఫీ పేరు మార్చవద్దని భారత క్రికెట్ దిగ్గజం, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ భావిస్తున్నాడట. ఈ మేరకు సచిన్ బీసీసీఐ, ఈసీబీతో మాట్లాడి రిక్వెస్ట్ చేసినట్టు సమాచారం. సచిన్ తో పాటు తాజాగా టీమిండియా దిగ్గజ ఓపెనర్ సునీల్ గవాస్కర్ సైతం పటౌడీ పేరుతో ఉన్న ట్రోఫీని మార్చడానికి వీలు లేదని భావిస్తున్నాడు. మన్సూర్ అలీ ఖాన్ పటౌడి పేరు మీద పెట్టబడిన ఈ ట్రోఫీని రీబ్రాండ్ చేయాలనే నిర్ణయం భారత మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్‌కు నచ్చలేదు. దీనిపై మాట్లాడుతూ, ట్రోఫీని రీబ్రాండ్ చేయడం దివంగత మున్సూర్ అలీ ఖాన్ పటౌడికి అన్యాయం చేసినట్టే అని గవాస్కర్ అభిప్రాయపడ్డారు. భారత క్రికెట్‌కు ఆయన చేసిన కృషిని మర్చిపోకూడదని సూచించారు. గవాస్కర్ మాట్లాడుతూ.. "ఇంగ్లాండ్, భారత్ మధ్య ఇంగ్లాండ్‌లో జరిగిన టెస్ట్ సిరీస్ విజేతలకు ఇచ్చే పటౌడీ ట్రోఫీని ఈసీబీ రద్దు చేయబోతోందనే వార్తలు నిజంగా కలవరపెడుతున్నాయి. వ్యక్తిగత ఆటగాళ్ల రిటైర్మెంట్ తర్వాత వారి పేరుతో ట్రోఫీ పెట్టడం గురించి వినడం ఇదే మొదటిసారి. అయితే ఈ నిర్ణయం పూర్తిగా ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డుదే. బీసీసీఐకి కూడా ఈసీబీ సమాచారం ఇచ్చి ఉండవచ్చు. పేరు మారిస్తే ఇంగ్లాండ్, ఇండియా క్రికెట్‌కు పటౌడీలు చేసిన కృషికి గుర్తింపు లేనట్టే. భవిష్యత్తులో ట్రోఫీ రీబ్రాండింగ్ జరిగే సందర్భాలు లేవని ఆశిస్తున్నా". అని గవాస్కర్ చెప్పుకొచ్చారు.

ఇంగ్లండ్ గడ్డపై భారత్%-%ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగే ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌ను 2007 నుంచి మన్సూర్ అలీఖాన్ (ఎంఏకే) పటౌడీ ట్రోఫీ పేరిట నిర్వహించడం జరుగుతోంది. ఇంగ్లండ్-భారత్ మధ్య టెస్టు మ్యాచ్ జరిగి 75 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని 2007లో ఈ ట్రోఫీని ఆరంభించారు. ఎంఏకే పటౌడీ 1961 నుంచి 1975 మధ్యకాలంలో భారత జట్టు తరఫున 46 టెస్టులు ఆడారు. 34.91 సగటుతో 2793 పరుగులు చేశాడు. వీటిలో ఆరు సెంచరీలు.. 16 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతను ఆడిన 46 టెస్టుల్లో 40 టెస్టులు ఇండియా కెప్టెన్ గా చేసాడు. 1967లో న్యూజిలాండ్‌పై భారతదేశం తొలి విదేశీ టెస్ట్ విజయాన్ని సాధించింది. పటౌడీ మొత్తం 310 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు.

# టెంబా అంటే అర్థం ఇదే.. అమ్మమ్మ పెట్టిన పేరుకు న్యాయం చేసిన బవుమా





**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా ప్రస్తుత క్రికెటర్ లో మోస్ట్ ట్రెండింగ్ లో ఉన్నాడు. ఈ సఫారీ కెప్టెన్ మీద సినిమా తీయాలే గానీ బవుమా మీద బయోపిక్ వస్తే బ్లాక్ బస్టర్ అవ్వడం ఖాయం. బవుమా క్రికెట్ కెరీర్ లోనే కాదు జీవితంలో లెక్కలేనన్ని ఎత్తు పల్లాలున్నాయి. అవమానాలు, విమర్శలు, ట్రోలింగ్స్, చిన్న చూపు చూడడం, తక్కువగా చేసి మాట్లాడడం, ఎత్తును కామెంట్ చేయడం, కలర్ పై జోక్ లు వేసుకోవడం లాంటి ఎన్నో బాధాకర సంఘటనలు బవుమా జీవితంలో ఎన్నో ఉన్నాయి. వాటన్నిటికీ సమాధానమిస్తూ తనపై వస్తున్న విమర్శలకు చెక్ పెట్టాడు. తాను అసామాన్యుడు అని నిరూపించాడు. సౌతాఫ్రికా క్రికెట్ లో ఐసీసీ ట్రోఫీ ఒక కల. 1998లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ వచ్చినప్పటికీ వరల్డ్ టైటిల్ ఒక్కటి కూడా కొట్టలేకపోయింది. దిగ్గజ క్రికెటర్లు ఎంత ప్రయత్నించినా సౌతాఫ్రికాపై వరల్డ్ టైటిల్ అందని కలగానే మిగిలిపోయింది. అయితే బవుమా రాకతో సౌతాఫ్రికా జట్టు చాలా కొత్తగా కనిపిస్తుంది. ప్రతి ఒక్కరిలో జట్టు కోసం ఏదైనా చేయాలనే కసి కనిపించింది. టెస్ట్ ఛాంపియన్స్ షిప్ ఫైనల్ కు వెళ్లినా అదృష్టవశాత్తు వెళ్లారని.. ఆస్ట్రేలియాపై చిత్తవడం గ్యారంటీ అనుకున్నారు. ఈ దశలో సౌతాఫ్రికా ఆశలను బవుమా నెరవేర్చగలడా అనే ప్రశ్నలకు చెక్ పెట్టి సఫారీలకు టెస్ట్ ఛాంపియన్స్ షిప్ టైటిల్ అందించాడు. సౌతాఫ్రికా దేశం తనపై పెట్టుకున్న ఆశలను బవుమా తీర్చాడు. 27 ఏళ్ళ తర్వాత తమ దేశానికి ఐసీసీ టైటిల్ అందించాడు. అయితే టెంబా అనే పేరుకు ఆశ అర్థం అని బవుమా చెప్పాడు. చిన్న వయసులో తన అమ్మమ్మ తనకు ఎందుకు టెంబా పేరు పెట్టిందో వివరించాడు. బవుమా మాట్లాడుతూ.. మా అమ్మమ్మ నాకు టెంబా అని పేరు పెట్టింది. ఈ పేరుకు అర్థం ఆశ. జాతి, దేశం నాపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని ఆ పేరు పెట్టారు. ఇంతకన్నా ఉత్తమమైన పేరు ఉంటుందా". అని బవుమా తెలిపాడు. సౌతాఫ్రికా ఆశలను నెరవేర్చడమే కాదు.. విమర్శించిన వారే ఇప్పుడు తలలు వంచుకుంటున్నారు. మరో 4 నుంచి 6 ఏళ్ళ పాటు బవుమా గురించి మాట్లాడకుండా చేశాడు.

# టెస్ట్ కెప్టెన్ అవుతానని ముందే తెలిసినా మా నాన్నకు చెప్పలేదు: గిల్ ఎమోషనల్





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా యువ సంచలనం శుభమాన్ గిల్ కొత్త బాధ్యతలు స్వీకరించనున్నాడు. రోహిత్ శర్మ తర్వాత భారత టెస్ట్ జట్టును ముందుకు తీసుకువెళ్ళడానికి సిద్ధమవుతున్నాడు. జూన్ 20 నుంచి ఇంగ్లాండ్ తో భారత్ 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ మెగా సిరీస్ గిల్ కు అగ్ని పరీక్షగా మారింది. కెప్టెన్సీతో పాటు బ్యాటింగ్ లోనూ గిల్ రాణించాల్సి ఉంది. ముఖ్యంగా ఇంగ్లాండ్ పిచ్ లపై గిల్ విఫలమవుతాడనే తీవ్ర విమర్శలు ఉన్నాయి. భారత టెస్ట్ కెప్టెన్సీ దక్కడం అత్యున్నత గౌరవం. 25 ఏళ్లకే కెప్టెన్సీ బాధ్యతలు అందుకున్న గిల్ భారత టెస్ట్ జట్టుకు ఓవరాల్ గా 37 వ కెప్టెన్. ఇంగ్లాండ్ సిరీస్ కు ముందు దినేష్ కార్తీక్ తో కలిసి ఒక ఇంటర్వ్యూలో గిల్ తన అనుభవాలను పంచుకున్నాడు. ఈ ఇంటర్వ్యూ లో ఫాదర్స్ డే సందర్భంగా గిల్ తన తండ్రి గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యాడు. స్కై స్పోర్ట్స్‌లో దినేష్ కార్తీక్‌తో జరిగిన సంభాషణలో గిల్ ఈ విధంగా అన్నాడు. "నిజాయితీగా చెప్పాలంటే, నేను భారత టెస్ట్ కెప్టెన్ అవుతానని నా తండ్రి కలలో ఊహించి ఉండకపోవచ్చు. నేను కూడా ఖచ్చితంగా అనుకోలేదు. మొదట్లో తనకు కెప్టెన్సీ ఇస్తారని తెలిసినా అధికారిక ప్రకటన వచ్చే వరకు నా తండ్రికి చెప్పకుండా రహస్యంగా ఉంచాను. నేను కెప్టెన్ అయిన తర్వాత నా తండ్రి నాకు ఫోన్ చేసి ఎమోషనల్ అయ్యాడు". అని గిల్ అన్నాడు.

జట్టులో ప్రతి ఒక్కరూ భద్రంగా, సంతోషంగా ఉండే సంస్కృతిని తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇండియా టెస్ట్ టీమ్ కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. మనం సాధించిన విజయాలు, ట్రోఫీలను పక్కనబెడితే జట్టులో అందరూ సురక్షితంగా, సంతోషంగా ఉండేలా టీమ్ సంస్కృతిని నిర్మించాలనుకుంటున్నా. మనం ఆడే మ్యాచ్‌లు, పోటీతత్వం, భిన్నమైన జట్ల వల్ల ఇది కాస్త కష్టమైన పనే అని తెలుసు. అయినా నేను అలా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా. ప్రతి ప్లేయరు సురక్షితంగా ఉండే వాతావరణాన్ని కల్పించాలి. దానివల్ల ప్లేయర్లలో ఉండే శక్తి సామర్థ్యాలు భద్రంగా ఉంటాయని నేను భావిస్తున్నా. ఓ కెప్టెన్‌గా నేను చేయవలసిన ముఖ్యమైన పని కూడా ఇదే' అని గిల్ చెప్పుకొచ్చాడు. టెస్ట్ సిరీస్ లో భాగంగా లీడ్స్‌లోని హెడ్డింగ్లేలో జూన్ 20 న తొలి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. సిరీస్‌లోని మిగతా నాలుగు టెస్టులకు ఎడ్జ్‌బాస్టన్, లార్డ్స్, ఓల్డ్ ట్రాఫోర్డ్ ఓవల్ వేదికలు కానున్నాయి. 2021-22 చివరిసారిగా భారత్ ఇంగ్లాండ్ లో పర్యటించింది. ఈ సిరీస్ 2-2 తో సమంగా ముగిసింది. 2024 ప్రారంభంలో ఇంగ్లాండ్, భారత్ చివరిసారిగా టెస్ట్ సిరీస్ ఆడాయి. ఈ సిరీస్ ను భారత్ 4-1 తేడాతో గెలుచుకుంది.

# ఫోటో స్టోరి: ఫెదర్ క్వీన్ ఊర్వశి రౌతేలా



నాక్షి చౌదరి గ్లామరస్ మెటాలిక్ డ్రెస్‌లో అదరగొట్టింది



బాలీవుడ్, టాలీవుడ్‌లో పరిచయం అవసరం లేని పేరు ఊర్వశి రౌతేలా. ఈ పంజాబీ బ్యూటీ ఓవైపు మెయిన్ స్ట్రీమ్ సినిమాలు చేస్తూనే, స్పెషల్ నంబర్లలోను నర్తిస్తోంది. ఇటీవల ఎన్బీకే సరసన -%దబిడి దిబిడి%-% పాటతో మరోసారి దేశవ్యాప్తంగా యూత్ ని ఆకర్షించింది. ప్రముఖ క్రికెటర్ పంథ్‌తో డేటింగ్ గొడవలతోను ఊర్వశి పేరు మార్మోగింది. క్రికెటర్ తో వివాదం తనను బాగా ఫేమస్ అయ్యేలా చేసంది. ఇక తానేం చేసినా తనను తాను సమర్థించుకుంటూ తెలివిగా ముందుకు సాగిపోతోంది ఈ పంజాబీ బ్యూటీ.

ఇటీవలే కేన్స్ - 2025 ఉత్సవాల్లోను ప్రత్యక్షమైన ఊర్వశి.. తనను ఫలానా హాలీవుడ్ స్టార్స్ మెచ్చుకున్నారని, క్వీన్ ఆఫ్ కేన్స్ అని పిలిచారని కామెంట్ చేసి దొరికిపోయింది. ఇక ఊర్వశిపై కామెంట్లు చేసేందుకు ఒక సెక్షన్ నెటిజనులు ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారు. అందువల్ల నిరంతరం ఊర్వశి ట్రోలింగ్ కి గురవుతోంది. తాజాగా ఈ భామ స్టన్నింగ్ ఫోజ్ ఒకటి ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. వైట్ అండ్ వైట్ లుక్ లో ఊర్వశి నిజంగా స్టన్నర్ గా కనిపిస్తోంది. ఇది ఊలు, అందమైన ఫెదర్స్ తో ఎంతో భారీతనంతో డిజైన్ చేసిన లెహంగా. దీనికోసం పక్షుల ఫెదర్స్ ని ఉపయోగించుకున్న తీరు ఆకట్టుకుంది. ఊర్వశి ఈ కొత్త డిజైనర్ లుక్ లో చాలా ప్రత్యేకంగా కనిపిస్తోంది. ఈ ఫోటోషూట్ ని షేర్ చేయడమే గాక దీనికి అందమైన క్యాప్షన్ ని ఇచ్చింది. మన ఆత్మలు దేనితో తయారు చేసినా.. అతడి హృదయం %డ% నా హృదయం ఒకటే! అని లవ్ సింబల్ ని షేర్ చేసింది. మొత్తానికి ఊర్వశి నిరంతరం తన ఉనికిని చాటుకునేందుకు చేయని ప్రయత్నం లేదు. ఇప్పుడు వైట్ అండ్ వైట్ ఫెదర్ లెహంగాలో ఎంతో ముగ్ధ మనోహరంగా కనిపిస్తోంది.



ఐశ్వర్య రాజేష్: గ్రేస్‌తో మెరుస్తున్న స్టైల్ ఐకాన్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com